www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419




# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

# SUPHALA AKSHARAM

## సిఎం రేవంత్, హిమాచల్ మంత్రి భేటీ



హైదరాబాద్,ఫిబ్రవరి26 హిమాచల్ ప్రదేశ్ మంత్రి విక్రమాదిత్య సింగ్ హైదరాబాదకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. మంత్రిని సిఎం సాదరంగా స్వాగతించి సన్మానించారు.

FRIDAY 27TH FEBUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 326 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 326 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# అభివృద్ధిని చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

- కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం కమిషన్ల కోసమే నిర్మాణం
- సిబిఐ విచారణ కోరినా పట్టించుకోని బిజెపి
- మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి పొంగులేటి

హైదరాబాద్,ఫిబ్రవరి26 (అక్షరం న్యూస్) తెలంగాణ ప్రధాన ప్రతిపక్ష నాయ కులు రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వ లేక విషం చిమ్ముతున్నారని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. వరుస ఎన్నికల్లో

మిగతా 2వ పేజిలో..






## భారతీయ విద్యాభవన్ తరహాలో స్కూళ్లు

- మౌళిక వసతులతో పాటు..బ్రేక్‌ఫాస్ట్
- విజయ డెయిరీ ద్వారా అవసరమైన పాల సరఫరా
- రవాణా కోసం ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం
- ప్రైవేట్ స్కూళ్ల ఫీజులకు కళ్లెం వేసేలా చర్యలు
- విద్యారంగంపై సమీక్షలో సిఎం రేవంత్ కీలక ఆదేశాలు

హైదరాబాద్,ఫిబ్రవరి26 (అక్షరం న్యూస్)

కోర్ అర్బన్ రీజియన్‌లో ప్రభుత్వ స్కూల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి సారించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉండాలని సూచించారు. గురువారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌పైన సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక

మిగతా 2వ పేజిలో..

## తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం

- పేదల ఇళ్లు కూల్చిన దుర్మార్గులు
- ముగ్గురు మంత్రుల పన్నాగం ఇది
- అసెంబ్లీలో మీ పక్షాన పోరాడుతాం
- కోర్టుల్లో పైసా ఖర్చు లేకుండా నిలబడతాం
- వెలుగుమట్ల బాధితులను పరామర్శించిన కెటిఆర్



ఖమ్మం,ఫిబ్రవరి26 తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో తొలగించిన ఆక్రమణలను కేటీఆర్ పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. వచ్చే నెల16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభమవుతుందని ఖమ్మం ప్రజల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావిస్తామని అన్నారు. మీ అందరికీ న్యాయం జరిగేవరకూ మీ పక్షాన ప్రభుత్వంపై పోరాడతామని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే మీ అందరికీ ఇదే స్థలంలో ఇళ్లస్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తామని కేటీఆర్ భరోసా కల్పించారు. అందరూ ధైర్యంగా ఉండాలని అంటూ బాధితులకు కేటీఆర్ మాటిచ్చారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎక్కడ చూసినా కూల్చివేతలేనని ఆరోపించారు. ఖమ్మంలో కూల్చివేసిన కాలనీ చూశానని.. ముగ్గురు మంత్రులకు 60 ఎకరాల మీద కన్నుబడిందని ఆక్షేపించారు. ముగ్గురు మంత్రులు కలిసికట్టుగా ఈ దుర్మార్గం చేశారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో

మిగతా 2వ పేజిలో..

## ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత మీదే

### శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులతో సిఎం రేవంత్



హైదరాబాద్,ఫిబ్రవరి26 తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ, ఆధిపత్యాన్ని సహించబోరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి గ్రూప్ 1 పరీక్షలను నిర్వహించి.. నియామక పత్రాలు అందించా మన్నారు. గ్రూప్ 1, 2 ఉద్యోగుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకున్నామని కోర్టుల్లో లీగల్ లిటిగేషన్ పెట్టారని, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క తప్పు కూడా చేయలేదని అన్నారు. బాగా చదువుకున్న వాళ్లను టీజీపీఎస్సీలో

మిగతా 2వ పేజిలో..

## ఇజ్రాయెల్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

- యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఎవోయూ
- ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు
- ఇజ్రాయిల్ పర్యటనలో ప్రధాని మోడీ ప్రకటన
- త్వరలోనే ఇండియా వస్తానన్న నెతన్యాహు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి26 ఇజ్రాయెల్-భారత్ మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరనుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. అలాగే ఇజ్రాయెల్‌లో కూడా త్వరలో యూపీఐ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. యూపీఐ పేమెంట్స్‌తో పాటు ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు కుదిరాయి. రెండు దేశాల మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జరగనున్నట్లు ఇరు దేశాల ప్రధానులు సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. మొత్తం 27 రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయి. మరోవైపు గాజాపై ప్రధాని మోదీ మరోసారి భారత్ వైఖరిని స్పష్టం చేశారు. మానవత్వం ఎప్పుడూ సంఘర్షణకు బలికాకూడదని అన్నారు. ప్రస్తుతం శాంతి ప్రణాళిక ద్వారా ఓ ముందడుగు పడిందని, ఈ ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతుగా నిలుస్తుందని మోదీ హామీ ఇచ్చారు. కూగా, త్వరలోనే భారత పర్యటనకు రావాల్సిందిగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహును ఆహ్వానించారు. అంతకు ముందు ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రధాని మోదీ

మిగతా 2వ పేజిలో..

## ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ



### వసలదారుల పట్ల అనుసరిస్తున్న విధానంపై కోర్టు ఆగ్రహం

న్యూయార్క్,ఫిబ్రవరి26 అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఆ దేశ న్యాయస్థానాల్లో వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ప్రపంచ దేశాలపై సుంకాల విషయాల ఇప్పటికే కోర్టు నుంచి వ్యతిరేక తీర్పు రాగా.. తాజాగా వలసదారుల విషయంలోనూ అదే అనుభవం ఎదురైంది. అక్రమ వలసదారులను వారికి సంబంధం లేని ఇతర దేశాలకు తరలించడాన్ని అక్కడి ఫెడరల్ కోర్టు తప్పుబట్టింది .అక్రమ వలసదారుల విషయంలో ట్రంప్ కార్యవర్గం తీసుకున్న నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ మసాచుసెట్స్‌లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి తీర్పునిచ్చారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులను

మిగతా 2వ పేజిలో..

# భారతీయ విద్యాభవన్ తరహాలో స్కూళ్లు

➢ మొదటి పేజీ తరువాయి

అంశాలపై సీఎం దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి , విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా , కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని మార్గనిర్దేశం చేశారు. బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌లో తప్పనిసరిగా పాలు అందజేయాలని నిర్దేశిరచారు. ఇందుకోసం విజయా డైరీ నుంచి పాలు సేకరించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఏఐ టెక్నాలజీని వినియోగించాలని దిశానిర్దేశర చేశారు. కోర్ అర్బన్ రీజియన్ మినహా మిగిలిన నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కొక మండలంలో ఆరుట్ల స్కూల్ తరహాలో ట్రాన్స్‌పోర్ట్‌తో సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ట్రాన్స్‌పోర్ట్ కోసం ఎలక్ట్రిక్రల్ బస్సుల ఏర్పాటు పైన అధ్యాయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రైవేట్ స్కూల్స్‌లో నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దుతో పాటు రికవరీ చేసేలా నిబంధన విధించాలని హుకుం జారీ చేశారు. ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సంబంధించి రికమండేషన్స్‌ని ప్రజాభిప్రాయం కోసం వెబ్‌సైట్‌లో ఉంచాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

➢ మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రాజెక్టుల అవినీతిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోనే ఎనిమిదో అద్భుతంగా చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం కమిషన్ల కోసమే కట్టారని పొంగులేటి ఆరోపించారు. 38 వేల కోట్లతో పూర్తి కావాల్సిన తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి, తమ రాచరికాన్ని చాటుకోవడం కోసం లక్షల కోట్లతో కాళేశ్వరం నిర్మించారు. తీరా చూస్తే ఎన్నికల ముందు ఆ ప్రాజెక్టు పేకమేడలా కూలిపోయిందని ఎద్దేవా చేశారు. గత నాలుగేళ్లలో 162 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేస్తే, అందులో 50 టీఎంసీలు తిరిగి సముద్రం పాలయ్యాయని ఆయన గణాంకాలతో వివరించారు. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ కోరినప్పటికీ, బీఆర్ఎస్ , బీజేపీల మధ్య ఉన్న అంతర్గత 'ఫెవికల్' బంధం వల్లే విచారణ ముందుకు సాగడం లేదని మంత్రి ఆరోపించారు. కేంద్ర సంస్థల నివేదికల ఆధారంగానే తాము జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేశామని, కానీ దీనిపై అసెంబ్లీలో చర్చ జరిగే సమయంలో ప్రతిపక్ష సభ్యులు పారిపోయారని దుయ్యబట్టారు. సభలో చర్చకు రమ్మంటే కుంటిసాకులు చెప్పే బావబావమరుదులు బయట మాత్రం అచ్చోసిన ఆంబోతుల్లా రంకెలు వేస్తున్నారని పొంగులేటి ఘాటుగా విమర్శించారు. నిత్యం పెయిడ్ ఆర్టిస్టులతో సోషల్ మీడియాలో విషం చిమ్ముతూ, శవాల మీద చిల్లర ఏరుకునే రకంగా ప్రతిపక్షం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజలు వీరి నిజస్వరూపాన్ని చూశారు కాబట్టే అన్ని ఎన్నికల్లో ఓడగొట్టారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీ పడదని మంత్రి స్పష్టం చేశారు. కృష్ణా పరివాహక ప్రాంత నీటిని నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ వాసులకు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ స్వార్థ నిర్ణయాల వల్ల రాష్ట్రం 15 ఏళ్లు వెనక్కి పోయిందని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని మరో 15 ఏళ్లు ముందుకు తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల పనులపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రతిపక్షం దమ్ముంటే అసెంబ్లీకి రావాలని ఆయన సవాల్ విసిరారు.

# తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం

➢ మొదటి పేజీ తరువాయి

ఎవరికీ తాము అన్యాయం చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. అందరూ ధైర్యంగా ఉండాలని.. మీ అందరికీ అదే ప్రాంతంలో అక్కడే ఇళ్ల స్థలాలు ఇల్లు ఇస్తామని మాటిచ్చారు. ఇక్కడి వారందరికీ అండగా నిలబడాలని తాను వచ్చానని చెప్పుకొచ్చారు. ఇళ్ల కూల్చివేతపై కోర్టుకి కూడా వెళ్దామని.. మీకెవరికీ ఒక రూపాయి ఖర్చు లేకుండా మీ తరపున తమ లీగల్ టీం పోరాడుతుందని మాజీమంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పేదలు ఎంతో కష్టపడి కట్టుకున్నఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లతో కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. రేవంత్ సర్కార్ కనికరం లేకుండా ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదల ఇళ్లను నేలమట్టం చేస్తోంది. ఈ క్రమంలో వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులను కలిశారు. ఇళ్లు కోల్పోయిన వెలుగు మట్ల బాధితులను కేటీఆర్, పార్టీ నేతలతో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మిమ్మల్ని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుస్తరు. మీకు అది చేస్తం.. ఇది చేస్తం.. అది చేస్తమని.. మీ 900 కుటుంబాల్లో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తాడు. మీరు ఐక్యంగా ఉంటేనే విజయం సాధిస్తరు.. లేదంటే వీళ్లు ఏం చేస్తరు. ఏ 100 మందితో వేలి ముద్రలు తీసుకొని మీకు ఆన్నేన్నో ఇస్తరు.. కేసీఆర్ 2000 డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించారు. వాటిలో కొన్ని మిగులున్నయట. ఆ ఇండ్లలో కొంతమందికిస్తమని చెప్పి వారిని లాక్కెళతారని కేటీఆర్ హెచ్చరించారు. ఓపీడీఆర్ వాళ్లు గతంలో ఎప్పుడో చేసిన పని. పాపం వాళ్లేం తప్పు చేయలేదు.. మీకు పట్టాలిప్పించారు. వాళ్లు తప్పు చేసిందేమి లేదు.. ఇప్పుడు వాళ్లను పట్టుకుని ప్రభుత్వం నానా మాటలు అంటోంది. ల్యాండ్ మాఫియానట.. ఎవడమ్మా ల్యాండ్ మాఫియా.. ఎవడైతే ఇవాళ మీ చుట్టూ వందల ఎకరాలు కొన్నాడో.. ఎవడైతే పేదవాడి ఇల్లు కట్టుకున్నడో వాడు మాఫియానా..? మీకు జరిగిన కష్టం.. మీ ఏడుపులు రాష్ట్రం మొత్తం చూసింది. మీ పిల్లలు, మీరు పడుతున్న అవస్థలు చూసే కేసీఆర్

సార్ మమ్మల్ని పంపించారు. దయచేసి ధైర్యంగా ఉండండి.. మీకు అన్ని రకాలుగా అండగా అజయ్ అన్న, మా ఎంపీ గాయత్రి రవిచంద్ర ఉంటారన్నారు. ఏ తప్పూ జరుగకపోతే ఆర్డీవోను ఎందుకు వెంటనే బదిలీ చేశారు. సమాధానం చెప్పాలే ప్రభుత్వం. మంత్రులు తప్పు చేయకపోతే.. నిజంగా ధైర్యముంటే వాళ్ళెందుకు రావడం లేదు.. ఇక్కడికి.. వాళ్లొచ్చి మాట్లాడాలి కదా.. అందుకే మీరు ధైర్యంగా ఉండండి. మీ వెంబడి కేసీఆర్ అన్న ఉన్నడు.. కేటీఆర్ అన్న ఉన్నడు. మేమంతా ఉన్నం. ఎట్టి పరిస్థితుల్లో మీకు న్యాయం జరిగేదాకా మేము అండగా ఉంటామని హామీనిచ్చారు. మీకు అన్ని కాగితాలున్నాయి.. కోర్టుకు పోదాం.. కోర్టుకు కూడా మీరు రూపాయి ఖర్చు పెట్టుకునే పని లేదు. పార్టీ తరపున మేం కొట్లాడుతాం.. మీకు మేం అండగా ఉంటాం. మళ్లీ వస్తాం మిమ్మల్ని కాపాడుకుంటాం. న్యాయపరంగా పట్టాలిప్పించే ప్రయత్నం చేస్తాం. దయచేసి ఐకమత్యాన్ని కోల్పోకండి.. సంఘటితంగా, ఒక్కటిగా ఉండండిని సూచించారు.

# ఇజ్రాయెల్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

➢ మొదటి పేజీ తరువాయి

చేసిన ప్రసంగాన్ని నెతన్యాహు ప్రశంసించారు. ఆయన ప్రసంగం ప్రతి ఒక్కరినీ కదిలించిందని అన్నారు. భారత్‌కు రుణపడి ఉన్నామని అన్నారు. మోదీ తమకు స్నేహితుడు కంటే ఎక్కువని అభివర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇజ్రాయెల్ పర్యటన రెండు దేశాల మధ్య సరికొత్త మైత్రికి నాంది పలికింది. విమానాశ్రయం నుంచి ఇజ్రాయెల్ పార్లమెంట్ వరకు మోడీకి లభించిన ఘన స్వాగతం ఈ పర్యటన ప్రాధాన్యతను చాటిచెప్పింది. పర్యటనలో భాగంగా నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తన వ్యక్తిగత విషయాన్ని ఒకటి పంచుకొని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు మాట్లాడుతూ.. తన భార్యతో తన మొదటి డేట్ ఒక భారతీయ రెస్టారెంట్‌లో జరిగిందని, ఆ భోజనం అద్భుతంగా ఉండటం వల్లే వారి బంధం బలపడిందని సరదాగా వ్యాఖ్యానించారు. దీనికి తాను, తన పిల్లలు కూడా భారత్‌కు రుణపడి ఉంటామని ఆయన అనగానే ప్రధాని మోడీ నవ్వు ఆపుకోలేక పోయారు. భారతదేశంలోని అపారమైన ప్రతిభను, ఇజ్రాయెల్‌లోని సాంకేతిక పరిజ్ఞానాన్ని కలపడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని ఇద్దరు నేతలు ఆకాంక్షించారు. ప్రధానంగా కచ్చితమైన వ్యవసాయం, సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఆవిష్కరణలు,

సాంకేతికత, అభివృద్ధికి సంబంధించి రెండు దేశాల మధ్య 16 కీలక అవగాహన ఒప్పందాలు జరిగాయి.రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేసేందుకు త్వరలోనే భారత్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నేతలు నిర్ణయించారు. 'మా వ్యక్తిగత స్నేహం, ప్రభుత్వాల మధ్య సహకారం, ప్రజల మధ్య అనుబంధం నానాటికీ బలపడుతోంది' అని నెతన్యాహు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దీనిని కొనసాగించేందుకు సాధ్యమైనంత త్వరగా భారతదేశంలో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటన కేవలం దౌత్యపరమైన ఒప్పందాలకు మాత్రమే పరిమితం కాకుండా, ఇద్దరు దేశాధినేతల మధ్య ఉన్న బలమైన వ్యక్తిగత స్నేహాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది.

# ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

➢ మొదటి పేజీ తరువాయి

టా÷-గగ్గ÷ట్ చేసిన సంగతి తెలిసిందే. అక్రమ వలసదారులను అమెరికా నుంచి గ్వాటమాల, దక్షిణ సూడాన్, కోస్టారికా వంటి ఇతర దేశాలకు తరలించారు. దీంతో ఈ తరలింపు ముప్పును ఎదుర్కొంటున్న వలసదారులు కోర్టులో దావా వేశారు. దావాపై తాజాగా న్యాయస్థానంలో విచారణ జరిగింది. సరైన భద్రతా చర్యలు తీసుకోకుండా, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, తగిన సమయం ఇవ్వకుండా వారికి సంబంధం లేని వేరే దేశాలకు తరలించడం చట్ట విరుద్ధమని కోర్టు తీర్పునిచ్చింది (÷బిుటుసజీ ఇనీబీసబి తిపపతిణసజీబితినీని ఇజీబు). ట్రంప్ కార్యవర్గం నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్ యంత్రాంగానికి 15 రోజుల సమయం ఇచ్చింది.

# మోసం గ్రామంలో వైభవంగా పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ

### ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దంపతులు



కొమురంభీం ఆసిఫాబాద్ /కాగజ్ నగర్ /ఫిబ్రవరి 26 /అక్షరం న్యూస్ –

కాగజ్ నగర్ మండలంలోని మోసం గ్రామంలో పోచమ్మ అమ్మవారి ప్రాణ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహించబడింది. గ్రామ దేవత అయిన పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి, వేద మంత్రోచ్చారణల మధ్య పురోహితులు విగ్రహ ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. ఈ శుభకార్యక్రమంతో గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.

**పట్టువస్త్రాల సమర్పణ:**

ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప – రమాదేవి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామంలో శాంతి సౌభ్రాతృత్వాలు నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

**భారీగా తరలివచ్చిన భక్తులు:**

ఈ వేడుకలో సర్పంచ్ భీమన్‌కార్ పద్మ వసంత్ రావు, ఉప సర్పంచ్ రోహిణి పుష్పలత రామయ్య, మాజీ సర్పంచ్ కునుషోత్ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ రౌతు సంతోష్, వార్డు సభ్యులు అంబిలపు గురు, కునుషోత్ దేవయ్య, రమేష్, సత్యన్న, పిప్పిరె పురుషోత్తం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రసాద వితరణ చేశారు. ఈ ప్రాణ ప్రతిష్ఠా వేడుకతో తమ గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహం మరింత పెరిగిందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# జూబ్లీహిల్స్ వెంకన్నకు పుష్పయాగం

### రెండు టన్నుల పూలతో విశేష అలంకరణ

హైదరాబాద్,ఫిబ్రవరి26 హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పుష్పయాగ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో దివ్యమైన పుష్పసుగంధాలతో, భక్తి పారవశ్య వాతావరణంలో పుష్పయాగ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆలయంలో ఫిబ్రవరి 17 నుండి 25వ తేదీ వరకు జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిసిన సంగతి తెలిసిందే. నిత్యకైంకర్యాలు, బ్రహ్మోత్సవాల సందర్భంగా అర్చకులు, పరిచారకులు, అధికారులు, భక్తులవల్ల తెలియకుండానే ఏవైనా లోపాలు సంభవించి ఉంటే, వాటి నివృత్తి కోసం పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

# ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత మీదే

➢ మొదటి పేజీ తరువాయి

నియమించాం. అన్ని జాగ్రత్తలతో పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించాం. మీరంతా శిక్షణ పూర్తి చేసుకొని ఉద్యోగాల్లో చేరుతున్నారు. ప్రభుత్వం మిమ్మల్నే రాష్ట్ర ప్రతినిధులుగా భావిస్తోంది. మీ ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలవుతాయి. మేం ఎన్ని పాలసీలు చేసినా.. దాని అమల్లో మీరే చాలా ముఖ్యం. బాధ్యతాయుతమైన పదవుల్లో చేరుతున్నారు. ఉద్యోగవిరమణ రోజు వరకు ఇదే స్ఫూర్తితో పని చేయాలి' అని దిశానిర్దేశర చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులతోపాటు శిక్షణ పూర్తి చేసుకున్న 271 మంది గ్రూప్-1, 171 మంది గ్రూప్-2 అధికారులు, 51 మంది మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అభివృద్ధిపై వందరోజుల కార్యక్రమాలు

- మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా కార్యాచరణ
- ప్రతీ శాఖ వందరోజుల కార్యాచరణపై ప్రణాళిక
- మార్చి 1న జిల్లా కలెక్టర్లతో సిఎం రేవంత్ సమావేశం
- అధికారుల సమావేశంలో సిఎస్ రామకృష్ణారావు ఆదేశం

హైదరాబాద్,ఫిబ్రవరి26 రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు ప్రజా ప్రతినిధులు పాల్గొనే ఈ వంద రోజుల కార్యక్రమంలో అన్ని శాఖల వారీగా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని సి.ఎస్ నిర్వహించారు.

స్పెషల్ సి.ఎస్ లు జయేష్ రంజన్, వికాస్ రాజ్ ,సి.వీ ఆనంద్ , సంజయ్ కుమార్ , మహేష్ దత్ ఎక్కా, సబ్యసాచి ఘోష్, నవీన్ మిట్టల్, దాన కిషోర్, అహ్మద్ నదీమ్, తదితరులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, ఈ వంద రోజుల కార్యక్రమంపై ఈ నెల 28వ తేదీన నిర్వహించే కార్యదర్శుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా మార్చ్ 1వ తేదీ ఆదివారం నాడు జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మార్చి 2వ తేదీ నుండి జూన్ 9 వ తేదీ వరకు వివిధ అభివృద్ధి పనులపై ప్రతీ శాఖ తమ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, జిల్లా కలెక్టర్ల సమావేశంలో చర్చనీయాంశాలు వెంటనే రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర మంత్రులు ప్రారంభిస్తారని ఇందుకు గాను ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ భవనాలను సిద్ధం చేయాలనీ అన్నారు. ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, హెల్త్, ఎడ్యుకేషన్, పంచాయితీ రాజ్, వ్యవసాయం, రెవెన్యూ, పర్యాటక, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమం, గృహనిర్మాణం, రెవెన్యూ, విద్యుత్, కార్మిక తదితర అన్ని శాఖలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సి.ఎస్ పేర్కొన్నారు. ముఖ్యంగా, పారిశుధ్యం గ్రామీణాభివృద్ధి ఆరోగ్య తదితర కార్యక్రమాలపై నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లకు అవగాహన చైతన్య కార్యక్రమాల మాదిరిగా కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సచివాలయం తోపాటు హెచ్.ఓ.డి లలో ఈ-ఆఫీస్ ను అమలు చేయాలని ఆదేశించారు.

# కుమ్మెర ఘటనపై స్పందించిన ఎన్‌హెచ్ఆర్సి

- నాలుగు వారాల్లో నివేదిక అందించాలని ఆదేశం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి26 నాగర్‌కర్నూల్‌లో జరిగిన కుల వివక్ష దాడి , పోలీసుల నిర్లక్ష్యంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయ్యింది. ఘటనపై నాలుగు వారాల్లోగా నివేదిక ఇవ్వాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించింది. న్యాయవాది వినోద్ హిందుస్థానీ దాఖలు చేసిన ఫిర్యాదుపై స్పందిం చిన కమిషన్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీకి నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై తీసుకున్న చర్యల నివేదికను నాలుగు వారాల్లోగా సమర్పించాలని ఆదేశించింది. ఈనెల 18న కుమ్మెర మల్లన్న స్వామి జాతర సందర్భంగా చిలుకేశ్వరం చంద్రకళ కుటుంబాన్ని ఆలయంలోకి ప్రవేశాన్ని నిరాకరించడంతో పాటు రెండు నెలల పసికందును ఉద్దేశపూర్వకంగా తొక్కడంతో ఆ శిశువు మరణించింది. నిందితులపై చర్యలు తీసుకోవాల్సిన చర్యలపై పోలీసులు నిర్లక్ష్యం వహించడాన్ని తప్పుపడుతూ న్యాయవాది కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితులు నాగర్‌కర్నూల్ పోలీసు స్టేషన్‌కు వెళ్లినప్పుడు, నిందితులకు ఉన్న రాజకీయ పలుకుబడి కారణంగా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడానికి అధికారులు నిరాకరించారని ఆరోపించారు. పోలీసులు రాజ్యాంగ రక్షణలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను సైతం ఉల్లంఘించారని కమిషన్ గుర్తించిందన్నారు. నిందితులను అరెస్టు చేయడం, విధి నిర్వహణలో విఫలమైన పోలీసు అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, బాధితులకు రక్షణతో పాటు పరిహారం అందించాలని కమిషన్ పేర్కొందని వివరించారు.. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు న్యాయం జరిగే పక్రియలో రాజకీయ పలుకుబడి అడ్డంకి కాకూడదని నిర్ధారించడానికి కమిషన్ జోక్యం ఒక కీలక ముందడుగు అన్ని వినోద్ హిందుస్థానీ పేర్కొన్నారు

# విద్యుత్ సరఫరాలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది

- మూడు డిస్కంల పరిధిలో 18 వేల మంది నియామకం
- మండలిలో ప్రశ్నలకు మంత్రి సమాధానం

అమరావతి,ఫిబ్రవరి26 లైన్‌మెన్‌ల నియామకంపై ఏపీ శాసనమండలిలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా మండలి సభ్యులు, ఆలపాటి రాజా, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు అడిగిన ప్రశ్నకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమాధానం ఇచ్చారు. నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం క్షేత్ర స్థాయి సిబ్బంది చాలా అవసరమని తెలిపారు. క్షేత్రస్థాయి విద్యుత్ అవసరాల కోసం కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్‌లో నియమించుకున్నామని వివరించారు. 18 వేల మంది మూడు డిస్కంల పరిధిలో వివిధ పద్ధతుల్లో నియామకమై పని చేస్తున్నారని అన్నారు. 5580 మంది ఎనర్జీ అసిస్టెంట్‌లకు ట్రైనింగ్ ఇచ్చి వారి సర్వీసులను ఉపయోగించుకుంటామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వెల్లడించారు. ఏఈల కొరతపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని, నియామకాలను త్వరలోనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ఆర్డీఎస్ఎస్ పనులు చేపడుతున్నామన్నారు. ఆర్డీఎస్ఎస్ ద్వారా ఫీడర్ బైఫరికేషన్ చేసి వ్యవసాయానికి నిరంతరాయ విద్యుత్ ఇస్తామని తెలిపారు. ఆర్డీఎస్ఎస్ పనుల కోసం సుమారు రూ. 8 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పుకొచ్చారు.

# పార్టీలకతీతంగా నగరాభివృద్ధికి పాటుపడదాం

- **టిఆర్ఎస్ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం లో మేయర్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం పార్టీలకు అతీతంగా నగరాభివృద్ధికి పాటుపడదామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. బి ఆర్ ఎస్ సభ్యులచే గురువారం మేయర్ ఛాంబర్ లో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సశీధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సమస్యలను పరిష్కరిశీచడానికి ప్రతి వార్డు సభ్యుడు పని చేయాలని అన్నారు. రామగుండం శాసన సభ్యులు ఎం . ఎస్. రాజ్ ఠాకూర్ నగర అభివృద్ధికి అవసరమైన నిధులు తెస్తున్న తరుణంలో ప్రజల సమస్యలు గుర్తించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిద్దామని అన్నారు. సుమారు 800 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి కొనసాగుతున్నదని అన్నారు. కాగా ఈ సంధర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ సభ్యులు ఆకారపు రేఖ ( 51 వ డివిజన్ ), కర్క పద్మజ ( 55 వ డివిజన్ ), తాళ్ల చిన్న రాజయ్య ( 20 వ డివిజన్ ), దారంగుల కుమార్ ( 28 వ డివిజన్ ), నిమ్మరాజుల రజిని ( 29 వ డివిజన్ ), బదావత్ నర్సమ్మ ( 26 వ డివిజన్ ), బుర్ర శశికళ ( 15 వ డివిజన్ ), మేకల శారద ( 60 వ డివిజన్ ) మేకల సమ్మయ్య ( 58 వ డివిజన్ ), రమ మందల ( 16 వ డివిజన్ ), శ్యామణి ఆవుల ( 6 వ డివిజన్ ) ప్రమాణ స్వీకారం చేశారు . ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , ఎ సి పి శ్రీహరి , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







# స్వచ్ఛ రామగుండం గా తీర్చిదిద్దడమే నా ప్రధాన లక్ష్యం...

- **మేయర్ మహంకాళి స్వామి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్వచ్ఛ రామగుండంశీగా తీర్చి దిద్దడమే ప్రదాన లక్ష్యమని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. ఎన్నికైన తరువాత తొలిసారిగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లోని పీఠం పై ఆశీనులై గురువారం పదవీ భాద్యతలు స్వీకరించారు . ఇంటింటికీ ఉచితంగా పంపిణీ చేయడానికి అంచనా వ్యయశీ రూ 10.00 లక్షలతో చెత్త డబ్బాలు కొనుగోలు చేయడానికై ప్రవేశపెట్టిన ఫైలు పై తొలి సంతకం చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో సానిటేషన్ నిర్వహణలో లోపాలను గుర్తించి ప్రక్షాళన చేయడం చేయడం జరుగుతుందని అన్నారు.

రామగుండం నగరంలో కొంతమంది తమ స్వస్థలం లో జనాభా వివరాలు నమోదు చేసుకుంటుండడంతో ఇక్కడ డేటా లో వారి వివరాలు ఉండడంలేదని అన్నారు. తద్వారా నిధుల మంజూరులో నివసిస్తున్న జన సంఖ్య ప్రాతిపదికన రామగుండం నగరానికి నిధులు దక్కడం లేదని అన్నారు. ఇక్కడ ఉంటున్న ప్రతి ఒక్కరు జన గణనలో ఇక్కడే నమోదు చేసుకోవాలని అన్నారు. అలాగే 1931 తర్వాత తొలిసారిగా జనాభా లెక్కల్లో భాగంగా కుల గణన కూడా జరుగుతున్న నేపథ్యంలో లెక్కలు సరిగా నమోదు అయ్యేలా పర్యవేక్షిస్తామని అన్నారు. అలాగే రామగుండం నగరానికి సానుకూలంగా ఉండేలా కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరుగుతుందని అన్నారు. సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించి రాబోయే 20 ఏండ్ల వరకు ఉపయోగపడేలా రూపొందిస్తామని అన్నారు. అంతేకాకుండా ఇప్పటి వరకు కొనసాగుతున్న 15 వ ఆర్థిక సంఘం గడువు ముగిసి ఏప్రిల్ 1 , 2026 నుండి 16 వ ఆర్థిక సంఘం అమల్లోకి వస్తున్న నేపథ్యంలో రామగుండం నగర పాలక సంస్థ కు ఈ ఐదేళ్లు నిధులు అధికంగా వచ్చేందుకు ఏమి చేయాలో అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా నివేదికలు పంపించడం జరుగుతుందని అన్నారు. సమగ్ర నగరాభివృద్ధి కొరకు ఒక డి పి ఆర్ రూపొందిశీచి ఎన్ ఎల్ ఎ , మంత్రి వర్యులు , ముఖ్యమంత్రి సహకారంతో నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయిస్తామని అన్నారు. తనను ఆశీర్వదించిన వారందరికీ మేయర్ కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు కుటుంబ సభ్యులతో కలసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం మేయర్ తన ఛాంబర్ లో పీఠం పై ఆశీనులయ్యారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు స్వయంగా విచ్చేసి మేయర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఎం ఎల్ ఎ . ఎశీ . ఎస్. రాజ్ ఠాకూర్, ఎం . ఎల్ ఎ. సతీమణి మనాలీ రాజ్ ఠాకూర్ , కాంగ్రెస్ నాయకులు దుద్దిళ్ల శ్రీను బాబు , జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ , వివిధ ప్రభుత్వ సంస్థలు , విభాగాల అధికారులు , సిబ్బంది , డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , పలువురు కార్పొరేటర్లు , ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు , పుర ప్రముఖులు , వివిధ సంఘాల ప్రతినిధులు , ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు , స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు , వివిధ పార్టీల నాయకులతో పాటు డివిజన్ ప్రజలు తండోప తండలుగా నగర పాలక సంస్థ కార్యాలయానికి తరలివచ్చి మేయర్ కు అభినశీదనలు తెలిపారు.





# సీతారామచంద్ర ప్రసన్నాంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 26:

బాలసముద్రం, ఏకశిలాపార్కు సమీపంలోని శ్రీ సీతారామచంద్ర ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న ద్విపుష్కర ప్రయుక్త పట్టాభిషేకోత్సవాత్మక పంచాహ్నిక పుష్కర బ్రహ్మోత్సవాలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా గురువారం నిర్వహించిన పుష్పయాగ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో సమాజంలో శాంతి, ఐక్యత, సద్భావన పెరుగుతాయన్నారు. శ్రీ సీతారామచంద్ర ప్రసన్నాంజనేయస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, సమృద్ధి చేకూరాలని ఆకాంక్షించారు. ఇటువంటి సంప్రదాయ ఉత్సవాలను తరతరాలకు నిలుపుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవి, ఆలయ కమిటీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు స్వాతి, ఉమా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.





## టౌన్షిప్ అంగన్వాడీ కేంద్రంకి కుర్చీల బహుకరణ



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నగర పాలక సంస్థ 24వ డివిజన్ ఎన్ టి పి సి, పి టి ఎస్ లోని డి టైపు అంగన్వాడీ కేంద్రంకి గురువారం సి హెచ్ అనిల్ కుమార్, రమ్యశ్రీ ల కుమారుడు వేదాంత్ సాయి జన్మదినం సందర్భంగా కుర్చీలు బహుకరించారు. ఈ మేరకు అంగన్వాడీ టీచర్ సుజాతకు అందజేశారు. వేదాంత్ సాయి చేత జన్మదిన కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలుపుతు ఆశీర్వదించారు.

## వందేళ్ల కమ్యూనిస్ట్ మహాసభను విజయవంతం చేయండి

- **సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ**




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

వందేళ్ల క్రితం నిర్వహించిన కమ్యూనిస్ట్ మహాసభకు శతాబ్దం పూర్తయిన సందర్భంగా ఫిబ్రవరి 27, 2026న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎన్టిపిసీ ఐఎఫ్టీయూ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు చిలుక శంకర్ మాట్లాడుతూ, భారతదేశం అర్ధ వలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థలో కొనసాగుతోందని, ఈ వ్యవస్థను నిర్మూలించి సమానత్వ సమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టు నాయకులు కలిసి మహాసభను ఏర్పాటు చేశారని తెలిపారు. ఆ మహాసభకు వందేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ సభకు ప్రజలు, కార్మికులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి. రాజేశం, గుండు రాజన్న, జి. కుమార్, ఎస్. చందు, పి. రమేష్, కె. మల్లేష్, బుక్య కిషన్, డి. రాజ్‌కుమార్, పి. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం లో ఇదరు కార్పొరేటర్లకు ఈ ఆరోగ్య కేంద్ర సిబ్బంది సత్కారం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

లక్ష్మీపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అందరు కలిసి, 21 డివిజన్ కార్పొరేటర్ గా గెలుపోంధినా స్వరూప సతీష్ కి, 22వ డివిజన్ కార్పొరేటర్ గా గెలుపోంధినా భాగ్యలక్ష్మి శంకర్ కి గౌరవ పూర్వకంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్స్ యు పి హెచ్ సి సంబంధించిన ఆరోగ్య కేంద్రానికి ఎల్లవేళలా తన వంతు డెవలప్మెంట్ కి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మాణికేశ్వర రెడ్డి , సూపర్‌వైజర్లు పారిజాతమశీ గారు, తిరుపతి గారు, స్టాఫ్ నర్స్ అనూష , ఫార్మసిస్ట్ శ్రవణ్ , అకౌంటెంట్ ప్రత్యూష గారు, ఏఎన్ఎం లు , ప్రభావతి, విమలా, రాధ, సారక్క, శ్రీమతి, ఆశాకార్యకర్తలు , కొమురయ్య,బుచ్చమ్మ పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ మల్లన్న



పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 26 అక్షరం న్యూస్;

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ను పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లన్న రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూల బొకే అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ మూడో వార్డు కౌన్సిలర్ మొలుగూరి కమల్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సరోజ సత్యనారాయణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామగుండం నగరపాలక సంస్థ

# మేయర్ గా మహంకాళి స్వామి బాధ్యతల స్వీకరణ

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పాలక పక్షం , ప్రతిపక్షం అనే తేడా లేకుండా అన్ని డివిజన్లలో అందరి సమన్వయంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని రామగుండం శాసన సభ్యులు ఎం . ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. మేయర్ గా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం లోని ఛాంబర్ లో గురువారం మహంకాళి స్వామి పదవీ



భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన సతీ సమేతంగా హాజరై శు భాకాంక్షలు తెలిపారు . ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా , యువజన నాయకుడిగా , కాంగ్రెస్ నాయకుడిగా , కార్పొరేటర్ గా సుదీర్ఘ కాలంగా సేవలందించిన దళిత నాయకుడు మేయర్ గా , కార్మిక నాయకుడు , బి సి నాయకుడు గా ఉన్న సీనియర్ నేత డిప్యూటీ మేయర్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఆశీర్వాదం తో ఎంపికయ్యారని అన్నారు. బొందల గడ్డగా మారిన రామగుండం నగరాన్ని ప్న నర్నిర్మించాలనే సంకల్పంతో ముందుకు



వెళ్తున్న తమ పై ఎంత దుష్ప్రచారం చేసినా సత్యదూరమైన మాటలను ప్రజలు నమ్మకుండా ఇటీవలి ఎన్నికల్లో అద్భుత ఫలితాలు ఇచ్చారని అన్నారు. త్రాగు నీరు , సాగు నీరు , మౌళిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తుండడంతో పాటు , 1 శ 800 మెగా వాట్ల థర్మల్ ప్రాజెక్ట్ తదితర పరిశ్రమలతో పారిశ్రామిక ప్రగతి రామగుండం నగరంలో చురుగ్గా సాగుతున్నదని అన్నారు. సామాన్యులకు అందుబాటులో ఉండి నూతన పాలక వర్గశీ పని చేయాలని సూచించారు.



## హమాలీ కార్మికులకు మెరుగైన వసతులు కల్పించాలి

- **సివిల్ సప్లయిస్ అధికారికి సమస్యలు వివరించిన సిపిఐ బృందం.**
- **జిల్లా అధికారి నుంచి సానుకూల స్పందన లభించింది : సాబీర్ పాషా**



భద్రాద్రి కొత్తగూడెం /

కొత్తగూడెం / ఫిబ్రవరి 26 అక్షరం న్యూస్ - : జిల్లా పరిధిలోని సివిల్ సప్లయిస్ విభాగం, వేర్‌హౌస్ గోడౌన్లలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా నేతృత్వంలో జిల్లా సివిల్ సప్లయిస్ అడిషనల్ మేనేజర్ మహేష్ కు వినతిపత్రం సమర్పించారు, సమస్యలను అధికారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ..గోడౌన్లలో కార్మికులకు కనీస సౌకర్యాలైన రెస్ట్ షెల్టర్లు, సైకిల్ షెడ్లు అదేవిధంగా మరుగుదొడ్లు లేక హమాలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఎగుమతి, దిగుమతి రేట్లను వెంటనే పెంచాలని కోరామని తెలిపారు. కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన సివిల్ సప్లయిస్ జిల్లా అధికారి, వీటిని త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని సాబీర్ పాషా తెలిపారు. సమస్యలు పరిష్కారం కానిపక్షంలో ఆందోళనలు చేపడతామని, అవసరమైతే సమ్మె బాట పడతామని తెలిపారు. ప్రతినిధి బృందంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గెద్దాడు నగేష్‌తో పాటు హమాలీ కార్మిక సంఘం నాయకులు రాములు, రమణయ్య, దాము, సూరయ్య తదితరులు ఉన్నారు.



## పసిబిడ్డ హంతకులను కఠినంగా శిక్షించాలి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 26:

నాగర్ కర్నూల్ జిల్లా బమ్మెరలో రజక కులానికి చెందిన పసిబిడ్డను కుల వివక్షతతోక్రూరంగా హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారం వెం కటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డుపై రజక సంఘం, సిపిఎం, సిఐటీయు నాయకులు హత్య ఘటనను నిరసిస్తూ గురువారం ర్యాలీ నిర్వహించారు. కార్య క్రమంలో సిఐటీయు మండల కన్వీనర్ పొదల నాగరాజు, ఎస్ఎస్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్, రజక సంఘంనాయకులు రామగుండం దశరథ, సాంబరాజు, సంతోష్, శ్రీనివాస్, ఐలయ్య, పాపయ్య, మహేష్, నరేష్, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ను కలిసిన ఈపి ఆపరేటర్స్

- **వికే కోల్ మైన్స్ కి పోస్టింగ్ కోసం వినతిపత్రం...**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం/ ఫిబ్రవరి 26 / అక్షరం న్యూస్ - :

కొత్తగూడెం ఏరియా జీకే ఓసీలో సుమారు 20 సంవత్సరాలు ఈపీ ఆపరేటర్లుగా విధులు నిర్వహించి వికే కోల్ మైన్స్ ప్రాజెక్ట్ అనుమతులు ఆలస్యం అవ్వడం వల్ల సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసీపీకి డిప్యూటేషన్ పంపించారని సుమారు 3 సంవత్సరాల నుండి 80 కిలోమీటర్లు ప్రయాణం చేసి విధులు నిర్వహిస్తున్నామని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ను కలిసి తమ డిప్యూటేషన్ రద్దు చేపించి వీకే ఓసి పర్మినెంట్ మైన్ కి పోస్టింగ్ తెప్పించాలని వినతి పత్రం ఇచ్చారు. ఈపీఆపరేటర్స్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలో క్రియాశీలక పాత్ర పోషించి సింగరేణి సంస్థ అభివృద్ధి పథంలో నడుచుటలో సింగరేణి సంస్థకే గుండె కాయగా , ముందు వరుసలో ఉండి కొత్తగూడెం ఏరియాను సింగరేణి సంస్థ లో ముందు వరుసలో ఉండే విధంగా కృషి చేశామని తెలియజేశారు. సింగరేణి సంస్థలో సుమారు 30 సంవత్సరాలు విధులు నిర్వహించి 55 సంవత్సరాల వయసులో కొత్తగూడెం నుండి సత్తుపల్లికి ప్రయాణం చేసి విధులకు హాజరు కావాల్సి వస్తుందని మానసికంగా , ఆరోగ్య సమస్యలు బిపి , షుగర్ వ్యాధులతో బాధపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ ఏరియా జనరల్ మేనేజర్ లు శాలెం రాజు , చింతల శ్రీనివాస్ ఇతర ఉన్నతాధికారుల తో చర్చించి , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామ్ సింగ్ , అశోక్ , సూర్యనారాయణ , శ్రీనివాస్ , ఎస్.డి హైమద్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## రంజాన్ ఏర్పాట్లపై నేడు అధికారులు మత పెద్దలతో సమావేశం

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రంజాన్ పండుగ ఏర్పాట్లపై ఈ నెల 27 వ తేదీ శుక్రవారం ఉదయం 10.00 గంటలకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు.రామగుండశీ శాసన సభ్యులు ఎం . ఎస్, రాజ్ ఠాకూర్ ముఖ్య అతిధులుగా రామగుండం నగర మేయర్ గౌ. మహంకాళి స్వామి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కావున ఈ సమావేశానికి అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు , సింగరేణి ఆర్ జి -1, ఆర్ జి.- 2 , ఎన్ టి పి సి , ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థల ప్రతినిధులు , ఎన్ పి డి సి ఎల్ , పోలీస్ అధికారులు , ముస్లిం మత పెద్దలు హాజరుకావాల్సిందిగా కోరారు.

## 103 కిలోల బరువున్నా మహిళకు విజయవంతమైన శస్త్ర చికిత్స



పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 26 అక్షరం న్యూస్;

ముత్తారం మండలానికి చెందిన ఒక 45 సంవత్సరాల మహిళ తీవ్రమైన కడుపు నొప్పి మరియు తీవ్ర రక్తస్రావం తో బాధ పడుతూ ముత్తారం మాజీగ్రాజ గారిని సంప్రదించగా, వారు ×ు మినిస్టర్ శ్రీధర్ బాబు సార్ కి విషయం తెలియ పరచారుమినిస్టర్ గారి సూచనల మేరకు సదరు పేషెంట్ ను డా శ్రీధర్ ఐజనా పెద్దపల్లి గారు పెద్దపల్లి మాతాశిశు ఆసుపత్రి లో అడ్మిట్ చేశారు. ఈ పేషెంట్ కి గర్భ కోశం లో ప్రాబ్లం ఉందని గుర్తించి ,అవసరం ఉన్న పరీక్షలు అన్ని నిర్వహించారుఈ పేషెంట్ 103 కిలోల బరువు కలిగి ఉంది ,ఇది చాలా కష్టతరమైన ఆపరేషన్ అయిన కూడా అత్యంత నైపుణ్యం ,అనుభవం ఉన్న డా. బి. శ్రీనివాస్ గారిని హైదరాబాద్ నుంచి పిలిపించి ఈ రోజు ఆ మహిళకు విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించడం జరిగిందితరచూ గా హై రిస్క్ ఆపరేషన్స్ నిర్వహించడం లో ముందున్న వైద్యులను మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ ని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష గారు అభినందించారు. అలాగేపెద్దపల్లి ఆసుపత్రి లో అందుతున్న సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని ఒక ప్రకటన లో తెలిపారు

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి , ప్రతినిధి ఫిబ్రవరి-26 అక్షరం న్యూస్;

జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం (చీఖీదీా) నో అర్హులైన వారు పంచాయతీ కార్యదర్శి, ఎంపిడిఓ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం లేదా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. బి.పి.ఎల్ కుటుంబాలలో కుటుంబాన్ని పోషించే ప్రధాన వ్యక్తి 18 నుంచి 60 సంవత్సరాల వయసు గలవారు మరణిస్తే వారు కుటుంబానికి ఈ పథకం కింద 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ఈ పథకానికి సంబంధించి మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఎటువంటి ఇతర ఆర్థిక సహాయాలు అందకుండా ఉండాలని , అప్పుడే ఈ పథకం అమలు అవుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వెల్ది హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 26:

మండలంలోని వెల్ది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చి అందరి మన్ననలను పొందారు. ప్రధానోపాధ్యాయురాలిగా ప్రణవి, డిఈవోగా సంధ్య, ఎంఇవోగా శ్రావ్య వ్యవహరించి అందరితో శభాష్... అనిపించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘునందన్ రెడ్డి, ఉ పాధ్యాయులు బి.మనోహర్, రాజారాం, శ్యాంసుందర్, మల్లారెడ్డి, శంకర్, నరేష్. వేణుమాధవ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు

## మైనారిటీ పథకాలను సద్వియోగం చేసుకోండి

- **రాష్ట్ర మైనారిటీ నాయకులు డా.నయీమ్ ఖురేషి.**



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / ఫిబ్రవరి 26 / అక్షరం న్యూస్ -:రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 2025- 2026 ఆర్థిక సత్సరంలో మైనారిటీ కోసం రెండు ప్రత్యేక పథకలు ప్రవేశ పెట్టారని రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి గురువారం ఓ ప్రకటన లో తెలిపారు. అర్హులైన వారు టిజిఓబి ఏం ఏం ఎస్ పోర్టల్ లో ఈ నెల మర్చి 1వ తేదీ వరకు దరఖాస్తు చెకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని జిల్లా లో ఉన్న ముస్లిం భౌద్దులు,సిక్కులు, పార్శిలు, జైనులు, స్వయం ఉపాధి పొందేందుకు గాను ఈ పథకంలను సద్వియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఎలకట్రిక్ స్కూటీ పథకం యూనిట్ విలువ రూ 1.50లక్షలకి సబ్సిడీ రూ. 1.20లక్షలు అభ్యర్థి వాటా రూ. 30వేలు ఉంటుందని అర్హతలు ఆధార్, ఫుడ్ సెక్యూరిటీ కార్డుతో పాటు వయసు 21 నుంచి 40 సంవత్సరలు ఉండాలని ఆర్టియే ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని వార్షికాదాయం గ్రామీణ ప్రాంతంలో రూ 1.5 లక్షల లోపు పట్టణ ప్రాంతలో రూ. 2 లక్షలు లోపు ఉండాలని అన్నారు. అదేవిదంగ తురకకాశి పథకం, యూనిట్ విలువ రూ 60 వేలు. 10వేలు తుల్కిట్స్ రూ. 50 వేలు జనరేటర్ దానికి అభ్యర్థి తురక కాశి ముస్లిం అయి ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ ల కోసం తలపెట్టిన పథకాన్ని సద్వియోగం చేసుకోవాలనీ నయీమ్ ఖురేషి కోరారు.

## ఎన్టిపిసి రిక్రియేషన్ క్లబ్ ఎన్నికలు వాయిదా

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఈనెల 28న జరగాల్సిన ఎన్ టి పి సి రిక్రియేషన్ కి అభ్యర్ధికలు వాయిదా వేశారు. గురువారం తుది జాబితా ప్రకటించాల్సిన సమయంలో నామినేషన్లు వేసిన వారిలో అధికారులు కూడా ఉండడంతో ఉద్యోగుల సంఘాలు అభ్యంతరం తెలిపాయి. అధికారులకు స్పందన రిక్రియేషన్ క్లబ్ ఉండగా మళ్ళీ ఉద్యోగుల జ్యోతికా క్లబ్ లో ఎన్నికల్లో పోటీ చేయడం సరికాదని వారు సూచించారు. అయినప్పటికీ పోటీ చేసిన అధికారులు విరమించుకోకపోవడంతో యూనియన్ బి ఎం ఎస్ ఐ ఎన్ టి యు సి తాము ఎన్నికలను బహిష్కరిస్తున్నామని లిఖితపూర్వకంగా తెలిపారు. ఈ మేరకు ఏజీఎం హెచ్ఆర్ కు లేఖ రాశారు. ఈ క్రమంలో ఎన్నికల అధికారులు క్లబ్ ఎన్నికలను వాయిదా వేసినట్టు ప్రకటించారు

పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

## ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షల నిర్వహణ

- **పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు, సీసీ కెమెరాల నిఘా.**
- **విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి: సీపీ.**



మంచిర్యాల జిల్లా /మంచిర్యాల /ఫిబ్రవరి 26 /అక్షరం న్యూస్–

రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో, మంచిర్యాల పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా సందర్శించారు. మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్‌లతో కలిసి కేంద్రాల వద్ద జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను మరియు సీసీ కెమెరాల నిఘాను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.?ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నారని, పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం నిఘా ఉంచుతాయని పేర్కొన్నారు. పరీక్షలు ముగిసే వరకు సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉంటారని స్పష్టం చేశారు.విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సీపీ సూచించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడంలో పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై మరియు పరీక్షా కేంద్రాల వద్ద అలజడి సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సీపీ వెంట మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, ఏసిపి ఆర్. ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోదరావు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్‌గా అంకిత్ ఐఏఎస్ పదవీ బాధ్యతలు స్వీకరణ



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 26 / అక్షరం న్యూస్ – :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా అంకిత్, ఐఏఎస్ గురువారం సాయంత్రం 06:19 గంటలకు ఐడీఓసి కార్యాలయంలోని తన ఛాంబర్‌లో తొలి సంతకం చేసి అధికారికంగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ



సందర్భంగా తెలంగాణ సదర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సిఎండి జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ మరియు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. వేణుగోపాల్ నూతన కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది హాజరై నూతన కలెక్టర్‌కు అభినందనలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జితేష్ వి. పాటిల్ జిల్లా అధికారులను నూతన కలెక్టర్‌కు పరిచయం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్, ఐఏఎస్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా కలెక్టర్‌గా పని చేసే





అవకాశం లభించడం తనకు గౌరవంగా మరియు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాల మేరకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకత, ప్రజాహితం ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ వేగవంతమైన సేవలందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు .జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పడం వంటి అంశాల్లో సమగ్రంగా ముందుకు సాగాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్‌కు భద్రాచలం పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో జరిగింది.జిల్లాకు తొలిసారిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఐఏఎస్‌ను ఇల్లందు క్రాస్ రోడ్‌లో గల సింగరేణి గెస్ట్ హౌస్ వద్ద కొత్తగూడెం ఆర్డీవో మధు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఐడీఓసి కార్యాలయానికి చేరుకుని అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా /చెన్నూరు / ఫిబ్రవరి 26 /అక్షరం న్యూస్ –

జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణలో అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. గురువారం ఆయన చెన్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, టీజీఎస్ డబ్ల్యు (ం+టాఔ) రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాల (బాలికలు) లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరీక్షల సరళిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మార్చి 16వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 23 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగంలో 5,372 మంది, ఒకేషనల్ విభాగంలో 888 మంది, అలాగే ద్వితీయ సంవత్సరంలో జనరల్ విభాగంలో 5,227 మంది, ఒకేషనల్ విభాగంలో 830 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పరీక్షల పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించామని పేర్కొన్నారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించాలని, 163 బి.ఎన్.ఎస్.ఎస్. (దీచీూా) సెక్షన్ అమలు చేస్తూ సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా టీజీఎస్ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో వైద్య శిబిరం, అవసరమైన మందులు అందుబాటులో ఉండాలని, ప్రశ్నాపత్రాలు మరియు జవాబు పత్రాల రవాణాలో తపాలా శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. అలాగే కేంద్రాలలో పారిశుధ్య నిర్వహణను పకడ్బంధీగా చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.



# “అరైవ్--అలైవ్” రెండో విడతలో డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు

- **రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం -- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

మంచిర్యాల జిల్లా /మంచిర్యాల /ఫిబ్రవరి 26 /అక్షరం న్యూస్–

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించడం మరియు ప్రతి వాహనదారుడు సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమే ప్రధాన లక్ష్యంగా “అరైవ్--అలైవ్” రెండో విడత కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్వయంగా హాజరై తనిఖీలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడిపే





వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రాణం కన్నా విలువైనది ఏదీ లేదని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. డ్రైవర్ల అజాగ్రత్త వల్ల అమాయకుల ప్రాణాలు పోకూడదని, సురక్షిత ప్రయాణం ద్వారానే ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులను చేరుకోగలరని ఆయన విజ్ఞప్తి చేశారు. రహదారి భద్రత పట్ల ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐ ప్రమోద్ రావు, ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- రోడ్డు ప్రమాదాలను 20 శాతం తగ్గించడమే లక్ష్యం: డీసీపీ ఏ.భాస్కర్.

మంచిర్యాల జిల్లా /నస్పూర్ /ఫిబ్రవరి 26 /అక్షరం న్యూస్ –

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ. భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌లతో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు ం భవనాలు, ఆర్‌టీసీ, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులతో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పటిష్ట చర్యలు అమలు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, అడ్డంకులను వెంటనే తొలగించాలని సూచించారు. ట్రాఫిక్ పోలీస్ అధికారులు అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు, లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, తక్కువ విజిబిలిటీ ఉన్న ప్రాంతాల్లో అదనపు వెలుతురు ఏర్పాటు చేయాలని సూచించారు. అధిక వేగం, ఓవర్ లోడింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి అమలు చేయాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో ప్రత్యేక లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారుల వద్ద కల్వర్టుల దగ్గర సూచికలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారులపై కేజ్ వీల్స్ వినియోగాన్ని నిరోధించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. కూరగాయల వ్యాపారులు రహదారులపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. రహదారులపై సంచరించే పశువులను గోశాలలకు తరలించాలని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో వీధి కుక్కల సమస్య నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వారి లైసెన్సులను రద్దు చేయాలని, ఓవర్ లోడింగ్ కేసుల్లో పట్టుబడిన వాహనాల వివరాలను ప్రజలకు వెల్లడించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డి.సి.పి. ఎ. భాస్కర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలను 20 శాతం మేర తగ్గించే లక్ష్యాన్ని నిర్దేశించామని తెలిపారు. జిల్లాలో ప్రమాద హాట్‌స్పాట్‌లను గుర్తించామని, నగర పరిధిలో వాహనాల వేగ నియంత్రణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదాలు, మరణాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.






# బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఎమ్మెల్యే గడ్డం వినోద్
- కాసిపేట మండలంలో రూ. 3.22 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు

మంచిర్యాల జిల్లా /కాసిపేట /ఫిబ్రవరి 26 /అక్షరం న్యూస్ –

బెల్లంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పేర్కొన్నారు. గురువారం కాసిపేట మండలంలోని తాటిగూడ గ్రామపంచాయతీలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ భవనం గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలన అందించే విధంగా ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా, కల్లంగూడలో పీడబ్ల్యూడీ (ఫాఔణ) రోడ్డు నుంచి కల్లంగూడ వరకు రూ. 1 కోటి 39 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, అలాగే పీఆర్ (ఌ=) రోడ్డు నుంచి కొత్త తిరుమలపూర్ వరకు రూ. 1 కోటి 43 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మద్దిమాడ గ్రామపంచాయతీలో రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, గ్రామాల అభివృద్ధి, రోడ్లు, భవనాలు మరియు మౌలిక వసతుల పెంపుదల ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సర్పంచులను అభినందిస్తూ, నియోజకవర్గంలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.





# గోదావరి పుష్కరాల నిర్వహణకు పక్కా కార్యచరణ సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- దక్షిణాది కుంభమేళా తరహాలో ఏర్పాట్లు.. పోలీస్, రెవెన్యూ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం

మంచిర్యాల జిల్లా /నస్పూర్ /ఫిబ్రవరి 26 /అక్షరం న్యూస్ –

రానున్న గోదావరి పుష్కరాల నిర్వహణకు సంబంధించి పూర్తిస్థాయి కార్యచరణను వెంటనే సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. గురువారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, డీసీపీ ఏ.భాస్కర్లతో కలిసి దేవాదాయ, పోలీస్, రెవెన్యూ, వైద్య, విద్యుత్, నీటిపారుదల తదితర శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గోదావరి పుష్కరాలు దక్షిణాది కుంభమేళా తరహాలో ఉంటాయని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ముఖ్యంగా మంచిర్యాల పట్టణంలో సుమారు 2 లక్షల మంది, గూడెంలో 50 వేల మంది, మరియు చెన్నూరు ప్రాంతాల్లో భక్తులు అత్యధికంగా వచ్చే అవకాశం ఉన్నందున, ఆయా ప్రాంతాల్లో పుష్కర ఘాట్ల ఏర్పాటు, పార్కింగ్, హోల్డింగ్ ఏరియా, పండల్స్, పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీరు మరియు లైటింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. భక్తుల సంరక్షణ దిశగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, డ్రోన్ల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. త్వరలో ఈ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రితో సమీక్ష ఉంటుందని వెల్లడించిన కలెక్టర్, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నివేదికలు అందించాలని ఆదేశించారు. రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ.. భక్తుల సంఖ్య అంచనాలకు మించి ఉండే అవకాశం ఉన్నందున, వర్షాలు కురిసే అవకాశాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఘాట్ల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస్ రావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, తహసిల్దార్లు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## వరుస దొంగతనాల కేసును ఛేదించిన పోలీసులు 11 తులాల బంగారం స్వాధీనం

- పోలీసుల పనితీరు బేష్.. అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ నితికా పంత్




కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా /కాగజ్ నగర్ / ఫిబ్రవరి 26 /అక్షరం న్యూస్–

కాగజ్ నగర్ పట్టణంలో ఇటీవల కాలంలో వరుస దొంగతనాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ముఠాను పట్టణ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. బాధితులు కోల్పోయిన భారీ మొత్తంలో బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ వెల్లడించారు. గురువారం కాగజ్ నగర్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె కేసు వివరాలను వెల్లడించారు.

**కేసు వివరాలు:**

పట్టణంలో మొత్తం 18 తులాల బంగారం దొంగతనానికి గురికాగా, పోలీసులు నిందితుల నుండి 11 తులాల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే కిలో వెండి చోరీ అవ్వగా, అందులో 500 గ్రాముల (అరకిలో) వెండిని రికవరీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని, నిందితులు ఈ చోరీలకు పాల్పడేవారని వివరించారు.

**నిందితుల వివరాలు:**

పోలీసుల విచారణలో నలుగురు వ్యక్తులను నిందితులుగా గుర్తించారు:

ఏ1 – ఇర్షాదుపాషా: జేసీబీ డ్రైవర్, సుభాష్ చంద్రబోస్ కాలనీ.ఏ2 – షేక్ అంజాద్: సెంట్రింగ్ వర్కర్, సర్ సిల్క్ కాలనీ.ఏ3 – మీర్జా సోహెల్ బేగ్: జేసీబీ డ్రైవర్, చింతగూడ.ఏ4 – చిలుకూరి శ్రీకాంత్: బాలాజీ నగర్ (నగల మరమ్మతు చేసే వ్యక్తి). ఇతను దొంగిలించిన ఆభరణాల విక్రయాల్లో నిందితులకు సహకరించేవాడు.

**తనిఖీలు ముమ్మరం:**

మిగిలిన 5 తులాల బంగారం మరియు 500 గ్రాముల వెండిని రికవరీ చేయాల్సి ఉందని, ఆ దిశగా విచారణ కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు. దొంగతనాలు ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన సీఐ ప్రేమ్ కుమార్, ఎస్సై సుధాకర్ మరియు సిబ్బందిని ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

## మహోన్నత చరిత్ర కలిగిన ప్రాంతం “గాంధారి ఖిల్లా”: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

- గాంధారి ఖిల్లా చరిత్ర భాగం-1' పుస్తకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్



మంచిర్యాల జిల్లా /నస్పూర్ /ఫిబ్రవరి 26 /అక్షరం న్యూస్ –

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని గాంధారి ఖిల్లాకు మహోన్నతమైన చారిత్రక నేపథ్యం ఉందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కొనియాడారు. గురువారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని తన ఛాంబర్‌లో నాయక్పోడ్ సేవా సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన “గాంధారి ఖిల్లా చరిత్ర భాగం-1” పుస్తకాన్ని ఆవిష్కరించారు.

**చరిత్రను భావితరాలకు అందించాలి:**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పూర్వకాలంలో పాండవులు ఈ ప్రాంతంలో పర్యటించినట్లు బలమైన చారిత్రక ఆధారాలు ఉన్నాయని, నేటికీ గిరిజనులు పాండవులను తమ ఆరాధ్య దైవాలుగా కొలుస్తారని తెలిపారు. తెలంగాణ సంస్కృతిలో వనదేవతలను ఆరాధించే సంప్రదాయం విశిష్టమైనదని, ఈ క్రమంలోనే గాంధారి ఖిల్లా మైసమ్మను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో కొలుస్తారని పేర్కొన్నారు. అటువంటి గొప్ప చరిత్ర కలిగిన గాంధారి ఖిల్లా వైభవాన్ని, విశేషాలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ఈ పుస్తకాన్ని తీసుకురావడం అభినందనీయమని రచయితను, సంఘం ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత మేసినేని రాజన్న, నాయక్పోడ్ సేవా సంఘం ప్రతినిధి పల్ల సత్యనారాయణ, నాయక్పోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ ప్రతినిధి గంజి రాజన్న, జిల్లా ప్రతినిధులు పెద్ది రాజన్న, గాంధారి మైసమ్మ ఆలయ కమిటీ ప్రతినిధి దైనేని రమేష్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్రమోడీ అరుదైన రికార్డు

• ఇన్‌స్టాలో వంద మిలియన్ల దాటిన ఫాలోవర్లు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి26 భారత ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. ప్రపంచంలో 100 మిలియన్ ఇన్‌స్టా ఫాలోవర్లు కలిగిన తొలి రాజకీయ నేతగా సరికొత్త రికార్డును నెలకొల్పారు. 2014లో ప్రధాని మోదీ తొలిసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో చేరారు. యువతరానికి కనెక్ట్ కావడంతో ఆయన ఫాలోవర్ల సంఖ్య నాటి నుంచీ పెరుగుతూనే ఉంది. ఫాలోవర్ల సంఖ్యాపరంగా ప్రధాని మోదీ తరువాతి స్థానంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిలిచారు. ఆయనను ఇన్‌స్టాలో ఫాలో అయ్యే వారి సంఖ్య 43.2 మిలియన్‌లు. ఆ తరువాతి స్థానాల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబొవో సుబియాంతో (15 మిలియన్ ఫాలోవర్లు), బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డి సిల్వా (14.4 మిలియన్ ఫాలోవర్లు), తుర్కియే అధ్యక్షుడు ఎర్డొగాన్ (11.6 మిలియన్ ఫాలోవర్లు), అ÷-జ్గ÷ంటీనా ప్రెసిడెంట్ జేవియర్ (6.4 మిలియన్ ఫాలోవర్లు) ఉన్నారు. ట్రంప్‌తో పాటు ఆ తరువాత నాలుగు స్థానాల్లో ఉన్న నేతల ఫాలోవర్ల సంఖ్యను కూలిపి చూసినా ప్రధాని మోదీ కంటే తక్కువగానే ఉండటం గమనార్హం. ఇక భారతీయ నేతల్లో కూడా ఫాలోవర్ల సంఖ్యాపరంగా ప్రధాని నెం.1గానే ఉన్నారు. ప్రధాని తరువాతి స్థానంలో ఉన్న యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు 16.1 మిలియన్ ఇన్‌స్టా ఫాలోవర్లు ఉండగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఉన్న ఫాలోవర్ల సంఖ్య 12.6 మిలియన్లు. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే ప్రధాని ఇన్‌స్టా వేదికగా వివిధ అధికారిక కార్యక్రమాలు, అంతర్జాతీయ పర్యటనలు, రాజకీయ కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు వివరాలను పంచుకుంటూ ఉంటారు. తన మనసులోని భావాలను కూడా ఫాలోవర్లతో షేర్ చేసుకుంటుంటారు.

## పెన్షన్ల హామీ గుదిబండ కానుందా

• పెంచితే ఖజానాపై బారీగా భారం
• పెంచకుంటే విపక్షాల నుంచి విమర్శలు
• మల్లగుల్లాలు పడుతున్న అధికార పక్షం

హైదరాబాద్,ఫిబ్రవరి26 ఆరు గ్యారెంటీలు, పెన్షన్ల పెంపు, తులం బంగారంపై విపక్ష బిఆర్ఎస్ ఎక్కడిక్కడ నిలదీస్తోంది. దీనికితోడు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సర్కార్‌ను నిలదీసేందుకు సన్నద్ధం అవుతోంది. బడ్జెట్ లెక్కలు వేసుకుంటున్న ప్రభుత్వం ఈ మొత్తాలకు మరింత వెచ్చించాలంటే జంకుతోంది. ఇప్పటికే వేలకోట్లు అప్పులకు గాను వడ్డీలు చెల్లిస్తోంది. 2024 సామాజిక సర్వే లెక్కల ప్రకారం ప్రస్తుతం 42.7 లక్షల మందికి పింఛను అందుతోంది. ఇందుకోసం ప్రతి నెలా రూ.950 కోట్ల వరకు ఖర్చవుతోంది. ఈ పింఛన్‌ను ప్రస్తుతానికి రూ.500 చొప్పున పెంచితే.. నెలకు సుమారు రూ.210 కోట్లు అదనంగా అవసరమవుతాయి. అంటే ఏడాదికి రూ.2500 కోట్లకు పైగా భారం ప్రభుత్వంపై పడనుంది. దీనిపై తుది నిర్ణయానికి వచ్చాక బ్జడెట్‌లో కూడా ప్రస్తావించే అవకాశాలున్నాయి. తొలి విడతలో పెంచాలని భావిస్తున్న మొత్తాన్ని కూడా కలిపి బ్జడెట్‌లో కేటాయింపులు చేయనున్నట్లు తెలుస్తోంది. కాగా, దివ్యాంగుల పింఛను పొందేవారు తక్కువ సంఖ్యలోనే ఉన్నారని, వీటి వరకు కొంత ఎక్కువ మొత్తం పెంచాలన్న విజ్ఞప్తులు కూడా ఉన్నాయి. అయితే అందరికీ ఒకే విధంగా, సమ స్థాయిలోనే పెంచాలని ప్రభుత్వం ప్రాథమికంగా ఒక అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. చేయూత ఫింఛన్లను ఇలా విడతల వారీగా పెంచుతూ ఎన్నికల నాటికి రూ.4 వేలకు తీసుకెళ్లాలన్న యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇప్పటివరకు అధికారుల స్థాయిలో మాత్రం చర్చలు మొదలుకాలేదు. ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకున్నాకే తమకు సమాచారం చేరుతుందని ఉన్నతాధికారి ఒకరు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేయూత పథకం కింద ఇస్తున్న పింఛన్‌ను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా.. పింఛను మొత్తాన్ని విడతల వారీగా పెంచాలన్న అభిప్రాయంతో ఉంది. ప్రస్తుతం చేయూత పథకం ద్వారా వృద్ధులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ రోగులు, డయాలసిస్ రోగులు, చేనేత, గీత కార్మికులు, బీడీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2016 చొప్పున, దివ్యాంగులకు రూ.4016 చొప్పున పింఛను ఇస్తోంది. కానీ, ఎన్నికల సమయంలో చేయూత పింఛన్‌ను రూ.4 వేలకు, దివ్యాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం వంటి హామీలను అమలులోకి తెచ్చిన రేవంత్‌రెడ్డి సర్కా రు.. ఇప్పుడు పింఛన్ల పెంపుపై దృష్టి సారించింది. అయితే ఈ హామీని కొంతకాలం ఆగాక నెరవేర్చడమా? లేదంటే ఇప్పటి నుంచే విడతల వారీగా పింఛను పెంచుతూ వెళ్లడమా? అని ఉన్నత స్థాయిలో చర్చ జరిగినట్లు సమాచారం. విడతలవారీగా పెంచితే.. తొలి విడతలో రూ.500 పెంచాలన్న అభిప్రాయంతో ప్రభుత్వం ఉందని తెలుస్తోంది.

## బాధ్యులపై కేసు నమోదు: ఎస్పీ

నాగర్ కర్నూల్,ఫిబ్రవరి26 జిల్లాలోని కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన ఘటన కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ఇరు వర్గాల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఈ క్రమంలో కుమ్మెర ఘటనపై ప్రెస్ మీట్ నిర్వహించిన జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. దేవాలయ పూజారి పెద్ద సాయిలు యాదవ్ సాక్ష్యం ప్రకారం... చిలకేశ్వర మౌనిక, చంద్రకళ అలియాస్ చాకలి కర్రెమ్మ, భౌరమ్మ కుమ్మెర మల్లన్న దర్శనం కోసం వచ్చిన టైంలో రద్దీ ఎక్కువగా ఉందని.. ఆ సమయంలో వారు బారికేడ్ దాటటానికి ప్రయత్నించారని.. క్యూ లైన్ లో వెళ్లమని చెప్పినందుకు తన బావ కొడుకు గణెళిశ్ కు ఫోన్ చేసి పిలిచిందని తెలిపారు. భౌరమ్మ బావ కొడుకు చాకలి గణెళిష్ కుమ్మెర గ్రామం వార్తలు అనే వాట్సప్ గ్రూప్ లో శ్రీనివాస్ రెడ్డి గురించి అశ్లీల ఆడియో పోస్ట్ చేయటంతో గణెళిశ్ ను శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించాడని తెలిపారు. ఈ క్రమంలో శ్రీనివాస్ రెడ్డి మరికొంతమంది గణెళిశ్, చంద్రకళను కొట్టారని అన్నారు. దీంతో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో శ్రీనివాస్ రెడ్డి తలకు గాయమైనట్లు తెలిపారు. ఫిబ్రవరి 18న గణెళిష్ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదులో తన భార్య, పాపపై దాడి గురించి ప్రస్తావించలేదని.. ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చారని తెలిపారు పోలీసులు. ఫిబ్రవరి 20న గణెళిశ్ అతని కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్ కు వచ్చి పిటిషన్ ప్రోగ్రెస్ గురించి అడిగారని.. 21న మౌనిక తన రెండు నెలల శిశివు కదలటం లేదని నాగర్ కర్నూల్ ప్రభుత్వాసు పత్రికి వెళ్లగా... డాక్టర్లు పరీక్షించి బ్రెయిన్ డెడ్ అని అదే రోజు ఉదయం 7.55 గంటలకు ప్రకటించినట్లు తెలిపారు. హాస్పిటల్ రికార్డు ప్రకారం కుటుంబం మెడికో లీగల్ కేసు, పోస్ట్ మార్టంకు ఒప్పుకోలేదని..పాప తండ్రి గణెళిశ్ తల్లి మౌనిక రిజిస్టర్ లో సంతకాలు చేసారని తెలిపారు.

# మమతా బెనర్జీ కళ్లు తెరవాలి



హైదరాబాద్,ఫిబ్రవరి26 బెంగాల్లో సర్ ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో అక్కడ జ్యుడిషియల్ అధికారుల అజమాయిషీలో జరగాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతోపాటే సర్ ప్రక్రియను అడ్డుకోరాదని మమతా బనర్జీకి సుప్రీం గట్టిగానే సూచించింది. నిజానికి సర్ ప్రక్రియ ద్వారా ఓట్లను సంస్కరించడం అవసరమే. తమిళనాట లక్షల్లో ఓట్లు తొలగించారు. గుజరాత్‌లోనూ తొలగించారు. ఇప్పుడు దక్షిణాదిలో కూడా సర్ ప్రక్రియ కొనసాగనుంది. ఈ క్రమంలో ఓట్లు తొలగింపు వల్ల ఎవరైనా తమ ఓటు నిజంగానే కోల్పోతే వారి పక్షాన ప్రభుత్వం పోరాడాలి. అంతే తప్ప అడ్డుకోవడం సరికాదు. ఇదేదో రాజ్యాంగ విఘాతం కలిగించారన్న రీతిలో ప్రచారం చేయడం విపక్షాలకు తగదు. ఎన్నికల కమిషన్ ఏం చేసినా, ఎలా చేసినా విమర్శించే విపక్ష స్థానంలో ఉన్న కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డిఎంకెపార్టీలు తీవ్రంగా అడ్డుపడు తున్నాయి. బ్యాలెట్ బాక్స్ లతో ఓటింగ్ విధానం ఎలక్ట్రానిక్ ఓటింగ్ పద్ధతికి మారాక కొన్ని ఎన్ని కల వరకూ బాగా నడిచిందని ప్రశంసలు ఇచ్చిన పార్టీలు ఇప్పుడు ఆ విధానం వల్ల తమకు నష్టం వాటిల్లుతోందని ఘోషిస్తున్నాయి. పార్టీ ఏదైనా తమకు ఓటింగ్ అనుకూలంగా రాకపోయి ఓటమిపాలైతే ఎలక్ట్రానిక్ ఓటింగ్ ప్రక్రి యలో లోటుపాట్లు ఉన్నందునే తాము ఓడిపోయామని విమర్శలు గుప్పిస్తున్నారు. విపక్ష పార్టీలు తమ స్థానాలు మారినా విమర్శలకు వెనుకాడడం లేదు. 'సర్' పేరెత్తితేనే విపక్షాల్లో అదీ అతి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ అపచారం జరిగిందని అంటున్నారు. ఇలా కాకుండా ఎక్కడైనా ఓట్ల తొలగింపుతో ఎవరైనా నష్టపోతే దానిని ఆధారంగా చేసుకుని పోరాడాలి. కానీ మొత్తం ప్రక్రియనే వ్యతిరేకించడం ద్వారా రాజ్యాంగాన్ని తృణీకరిస్తున్నాయని గుర్తించాలి. సుప్రీం ఇచ్చిన ఆదేశాలు లేదా సూచనలు ఆయా రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. ఇంకా సర్ ప్రక్రియను అప్రతిష్టపాలు చేయాలనే ఆలోచన నుంచి రాజకీయ పార్టీలు బయటపడాలి. ఎన్నికల కమిషన్ పై సవాల్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీపై తమ నిరసన ధ్వనులను పెంచుతున్నాయి. ఒకపక్క ఎన్నికల కమిషన్ త్వరలో ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళ నాడు, కేరళ వంటి రాష్ట్రాలలో ఓటర్ల జాబితా విస్తృత సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టగా కాంగ్రెస్ అధ్యక్షు డు రాహుల్గాంధీ, 'ఓట్ చోరీ' ప్రచార కార్యక్రమాన్ని బహుళ ప్రచారం చేస్తున్నారు. బీహార్ ఎన్నికల్లో చతికిలపడినా ఓటరు జాబితా విషయంలో రాజీ పడేది లేదనే ధోరణిలో ముందుకు కదులుతున్నారు. బీహార్లో 'సర్' కార్యక్రమం చేపట్టినప్పుడు ఎన్నికల కమిషన్ను కాంగ్రెస్ పార్టీ విపరీ తంగా ఆరోపణలు గుప్పించింది. ఎన్నికల కమిషన్ తన ధోరణిలో తనప్రణాళిక ప్రకారం ఓటరు జాబితా సవరణ కార్యక్రమం చేపట్టింది. ఎన్నికలు సజావుగానే నడిపించింది. బీహార్లో అప్పటికే అధికారంలో ఉన్న పార్టీకే ప్రజలు పట్టం కట్టారు. అంటే విపక్షాల అభ్యంతరాలు ఎవరినీ కదిలించలేదన్నది సుస్పష్టం. అయినా కాంగ్రెస్ తదితర పక్షాలు తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లన్న ధోరణిలో తమ పిడివాదంతో విమర్శలు గుప్పిస్తున్నాయి. ఓటు దొంగల కబంధ హస్తాల నుంచి భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించే నినాదంతో కాంగ్రెస్ సంతకాల సేకరణ చేస్తోంది. బీహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన ఆలోచనలో మార్పు తెచ్చుకోగలదని అందరూ భావించారు. కానీ అలా జరుగలేదు. కనీసం ఆది నుంచీ ఒకే మాటమీద వ్యవహా రాన్ని నడిపిస్తున్నారు. బోగస్ ఓట్లను చేర్చడం, విపక్ష అనుకూల ఓటర్లను తొలగించడం, ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడడం వంటివి ఎన్నికల కమిషన్ భారతీయ జనతా పార్టీలు కలిసికట్టుగా వ్యవహరిస్తున్నాయన్నది కాంగ్రెస్ ఆరోపణలు. బిజెపి ఓటర్లకు ఆయా నియోజక వర్గాల్లో నగదు పంచుతున్నా చర్యలు తీసుకోకుండా, ఇసి సహకరిస్తోందని విపక్షాలు గట్టిగా నమ్ముతున్నాయి.

తాజాగా పశ్చిమ బెంగాల్లో ఓటర్ల జాబితా సవరణ మొదలైంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఎన్నికల కమిషన్పై రుసరుసలాడుతు న్నారు. దేశవ్యాప్తంగా ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఒక ఉద్దేశపూర్వక కుట్రగా అభివర్ణించారు. బీహార్ లో 'సర్' అమలులో విజయవంతమైన కార్యక్రమంగా రూపొందించి దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాన్ని చేప ట్టేందుకు ఇసి నిర్ణయం తీసుకుందంటే అది ఎంతోమంచి కార్యక్రమమేననుకోవాలి. అయినా బిజెపియేతర ఇండియా కూటమిలు ప్రధానపక్షమైన కాంగ్రెస్ఎన్నికల కమిషన్ వివవరణలను ఆకళింపు చేసుకోలేకపోయింది. దానికితోడు దేశవ్యాప్త 'సర్' విచారణ కోసం నియమితులైన 16మంది బిఎల్ఎలు ఒత్తిడి వల్లనే మరణించారన్న వార్తలను ఆసరాగా చేసుకుని ఇసి ఒత్తిడిలపై కాంగ్రెస్ ధ్వజమెత్తింది. పశ్చిమ బంగలోని ధులగోరి, బిరాటి, న్యూటెన్ ఘసురి వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉండే బంగ్లా దేశీయులు ఓటర్ల జాబితా ఏరివేతలో తగు పత్రాలు చూపలేక అక్రమంగా వలస వచ్చినట్లు తేలినవారంతా ఇప్పుడు బంగ్లాదేశ్ దారిపట్టారు. ఇప్పుడీ కార్యక్రమం వలన పశ్చిమ బెంగాల్లో సంక్లిష్ట పరిస్థితులేర్పడ్డా యి. బంగ్లాదేశ్ నుంచి వచ్చి బెంగాల్లో ఉండేవారి పత్రా లను చూసే పనిని బిఎస్ఎఫ్ జవాన్లకు అప్పగించారు. వెనక్కివెళ్లే సమయంలోనూ వీరే వారిపత్రాలను పరిశీ లించి పోలీసులకు పంపాల్సి ఉంటుంది. ఈ పక్రియ ఎంతో కష్టమైనది. సుదీర్ఘమైనది. బంగ్లాదేశీయుల రివర్స్ మైగ్రే షన్తో బెంగాల్ పోలీసులు సతమత మవుతున్నారు. సరైన పత్రాలు లేనివారిని నిర్బంధించి జైల్లోపెట్టే పరిస్థితి ఉంది. నిజానికి బంగ్లాదేశీయులు పశ్చిమ బెంగాల్లో ప్రవేశించిన పుడు దళారీల ద్వారా ఆధార్ కార్డులు రేషన్ కార్డులు, ఓటరు ఐడీలతో ప్రవేశించారు. ఇప్పుడు అలాంటి ఎన్నీ బయటపడి పత్రాలన్నీ నకిలీవని తేలుతున్నందున మమతా బెనర్జీ సిగ్గుపడాలి.

# ప్రైవేట్ విద్యుత్ బస్సులకు ఆర్టీసీ డిపోలు

• ఆర్టీసికి ప్రయోజకరం కాదన్న లెఫ్ట్
• పునరాలోచన చేయాలని సిపిఎం లేఖ

అమరావతి,ఫిబ్రవరి26 ప్రయివేటు విద్యుత్ బస్సులకు ఆర్‌టిసి డిపోలను అప్పగించడాన్ని ఆపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. పిఎంఇ పేరుతో ప్రయివేటు విద్యుత్ బస్సులను పూణెకు చెందిన పినాకల్ కంపెనీ నిర్వహిస్తున్నట్లు, దానికోసం 11 డిపోలకు చెందిన 12 స్థలాలను వారికి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పత్రికల్లో వార్తలు రావడం ఆందోళనకరమని తెలిపారు. పిఎం ఇ-బస్సు సేవ పథకంలో గ్రాస్ కాస్ట్ కాంట్రాక్టు పద్ధతిలో ప్రయివేటు సంస్థల ద్వారా బస్సులు నిర్వహించే పద్ధతి అటు ఆర్‌టిసికి, ఇటు ప్రజలకు ప్రయోజనం కాదని పేర్కొన్నారు. విజయవాడలోని విద్యాధరపురం, గుంటూరు-2, నెల్లూరు-2, తిరుపతిలో మంగళం డిపోలను పూర్తిగా, మరో ఎనిమిది డిపోలను పాక్షికంగా ప్రయివేటు వారికి ఇవ్వాలని ఆర్‌టిసి ఉత్తర్వులివ్వడం, మనుగడకు, ప్రజల ప్రయోజనాలకు నష్టకరమని పేర్కొన్నారు. మరికొన్ని సిఎన్‌జి బస్సులనూ నడపనున్నట్లు వార్తలొస్తున్నాయని, ఈ కొత్త విధానంపై కార్మిక సంఘాలతో, నిపుణులతో చర్చించడంతో పాటు, ఇతర రాష్ట్రాల్లో అమలుతీరుపై సమగ్రంగా అధ్యయనం చేసిన తర్వాతనే తుది నిర్ణయం తీసుకోవాలని కోరారు. విద్యుత్ బస్సులను నడపాల్సి వస్తే దశలవారీ ఆర్‌టిసి సంస్థ ద్వారానే నడపాలని, అందుకు అనుగుణంగా ప్రభుత్వ నిర్ణయం వుండాలని తెలిపారు. విద్యుత్ బస్సుల పేరుతో ప్రయివేటు కన్సార్టియంలకు రూ.కోట్లు విలువ చేసే డిపోలు, స్థలాలను ఇచ్చేసే ప్రతిపాదనలు అంతిమంగా ఆర్‌టిసికి, ప్రజల ప్రయోజనాలకు నష్టం కలుగజేస్తాయని వివరించారు. స్త్రీ శక్తి పథకం అమలు వల్ల ప్రయాణికుల రద్దీ పెరిగిందని, సిబ్బందిపై పని ఒత్తిడి పెరిగిందని తెలిపారు. డిమాండ్‌కు అనుగుణంగా 4 వేల బస్సులు, 11 వేల మంది ఉద్యోగుల అవసరం వుందని కార్మిక సంఘాలు చెబుతున్నాయని, డిపోలను విస్తరించి రవాణా సౌకర్యాలను మరింత పెంచాల్సి వుందని పేర్కొన్నారు. డిపోల ప్రయివేటీకరణను ఉపసంహరించుకుని, రద్దీకి అనుగుణంగా బస్సులను, సిబ్బందిని నియమించాలని శ్రీనివాసరావు కోరారు.

# పవిత్ర రోజాలో ఆరోగ్య రహస్యం (ఆధ్యాత్మికం )



గుంటూరు,ఫిబ్రవరి26 రంజాన్ మాసంలో ఉపవాసదీక్ష ప్రత్యేకతే వేరు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపావాస దీక్ష చేయడం ఆరోగ్య రక్షణ రహస్యం దాగివుంది. పవిత్ర గ్రంథమైన ఖురాన్ ప్రకారం ఉపవాస దీక్షలు పాటించడం ఆరోగ్యానికి మంచిదేనని గ్రంథాలు తెలుపుతున్నాయి. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసదీక్షలు చేపట్టడడంవల్ల ఎంతో పుణ్యం, మంచి ఆరోగ్యంగా ఉంటామని ఇస్లామిక్ గ్రంథాలు పేర్కొంటున్నాయి. సూర్యోదయానికి ముందు సూర్యాస్తమయం తర్వాత ఆహారం తీసుకోవడం ద్వారా జీర్ణకోశ సంబంధ వ్యాధులు దూరమవుతాయని ప్రకృతి వైద్యులు స్పష్టం చేస్తున్నారు.రోజావల్ల జీర్ణకోశ వ్యాధులు దూరం సహర్, ఇఫ్తార్ వేళలో ఆహారాన్ని తీసుకోవడంలో ఎన్నో శాస్త్రీయ కారణాలు కనిపిస్తున్నాయి. రుషులు, సూర్యోదయానికి ముందు సూర్యాస్తమయం తర్వాత ఆహారాన్ని తీసుకునేవారని, ఉద యం, సాయంత్రం వేళల్లో ఆహారాన్ని స్వీకరించడం ద్వారా ఎన్నో లాభాలున్నాయి. తీసుకున్న ఆహారం సంపూర్ణంగా జీర్ణమవుతుందని, జీర్ణశక్తి పెరుగుతుందని, దీంతో రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. రోజా సమయంలో ఎక్కువగా పండ్లు ఫలాలు తీసుకుంటారని వీటిలో ఫోరిక్ యాసిడ్, కాల్షియం ఉంటాయి. ఇవి ఎనిమియాను దూరం చేస్తాయి.సంవత్సరంలోని 12 నెలల్లో పవిత్రమైన రంజాన్ మాసానికి విశేష ప్రాముఖ్యత ఉంది. సూర్యోదయానికి ముందు ఆహారం తీసుకోవడంలోనే ఆరోగ్యం దాగి వుందని ఇస్లాం బోధిస్తుంది. మహ్మద్ ప్రవక్త కూడా ప్రాతఃకాలానికి ముందే ఆహారాన్ని స్వీకరించేవారని ఆయన అనుచరులు ఎన్నో హదీసులలో వివరించారు. ఉపవాస వ్రతం రోజా ఈ మాసంలోనే విధిగా నిర్ణయించబంది. వేయి మాసాలకన్నా అత్యంత విలువైన రాత్రి లైలతుల్ ఖద్ర్ మానవాళి మార్గదర్శనం కోసం దైవం పంపిన పవిత్ర గ్రంథం ఖురాన్ కూడా ఈ మాసంలోనే అవతరించింది. ఇన్ని ప్రత్యేకతలు ఉన్న రంజాన్ మాసం రోజాలు ఉండేవారికి అంత పుణ్యం ఉంటుందని ఇస్లామిక్ గ్రంథాలు తెలుపుతున్నాయి. రోజా వల్ల మానవులను మంచివారుగా సౌశీల్యవంతులుగా, దైవభీతి గలవారుగా తీర్చిదిద్ద డం, దీనివల్ల భక్తిని పెంచే అవకాశం ఉంది. స్త్రీ పురుషులందరూ రోజా వ్రతాన్ని తప్పనిసరిగా పాటించాలని దేవుడు ఆదేశించాడు. ఎవరైనా దీన్ని తిరస్కరిస్తే మతభ్రష్టులు, మార్గభ్రష్టులు అయ్యే అవకాశముంది. మానవుల బలహీనతలను, వారి కష్టసుఖాలను బాగా తెలిసిన దేవుడు ఉపవాసాలను విధిగా చేసినప్పటికీ కొందరికి కొన్ని మినహాయింపులు కూడా ప్రసాదించారు. చిన్నపిల్లలు, బాటసారులు, వ్యాధిగ్రస్తులు, వృద్ధులు, గర్భవతులు, బాలింతలు, మతిస్థిమితంలేని వారు అపరిశుద్ధావస్తలో ఉన్న స్త్రీలు ఉపవాసవ్రతం నుంచి మినహాయింపు ఉంది.ఉపవాసాలు ఉండటంవల్ల మనుషులు ఆరోగ్య వంతులుగా ఉంటారని బ్లడ్ ప్రెషర్, షుగర్ సాధారణ స్థితికి వస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. జీర్ణ వ్యవస్థకు విశ్రాంతి కలుగుతుందని తెలిపారు. బరువు తగ్గడానికి ఉపయోగ పడుతుందనితెలిపారు.

## హుక్ స్టెప్ ను కాపీ చేశారా?



నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ప్యారడైజ్. ఈ సినిమా కోసం అభిమానులు ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇందులో నాని సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. దీంతో ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పై భారీ బజ్ నెలకొంది. నాని ఈ సినిమాలో డిఫరెంట్ లుక్ తో పాటు యాక్షన్ మోడ్ లో కనిపించనున్నాడు. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తాజాగా ప్యారడైజ్ సినిమా నుంచి ఆయా షేర్ అనే సాంగ్ ను విడుదల చేశారు. అనిరుధ్ ఈ సినిమాకు సంగీతం అందించారు. నాని పుట్టిన రోజు సందర్భంగా ఈ సాంగ్ ని విడుదల చేశారు. విడుదలైన కొన్ని గంటల్లోనే ఈ సాంగ్ సోషల్ మీడియాలో దుమ్మురేపింది. ఎక్కడ చూసిన ఈ సాంగే వినిపిస్తుంది. అలాగే ఈ సాంగ్ లోని హుక్ స్టెప్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. నాని ఈ సాంగ్ లో డాన్స్ అదరగొట్టాడు. ముఖ్యంగా హుక్ స్టెప్ అందరిని విశేషంగా ఆకట్టుకుంది. అయితే ఈ సాంగ్ హుక్ స్టెప్ ను కాపీ చేశారంటూ సోషల్ మీడియాలో కొన్ని మీమ్స్ వైరల్ అవుతున్నాయి. తాజాగా ఓ యూట్యూబర్ మాత్రం ఇందులో నాని వేసిన హుక్ స్టెప్ నాదే అని, కాపీ కొట్టేశారని అంటున్నాడు. బాబా జాక్సన్ పేరుతో ఉన్న ఓ ఇన్ఫ్లుయెన్సర్ సోషల్ మీడియాలో డాన్స్ వీడియోలతో పాపులర్ అయ్యాడు. డిఫరెంట్ డాన్స్ మూవీస్ తో మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకున్నాడు. గతంలో ఓ ఫారెనర్ తో కలిసి ఈ డాన్స్ స్టెప్ వేశాడు. అదే స్టెప్ ను ఇప్పుడు నాని ప్యారడైజ్ సినిమాలో కాపీ చేశారని అంటున్నారు. కొంతమంది నెటిజన్స్ ఆ రెండు వీడియోలను పక్కపక్కన పెట్టి ఒరిజినల్, కాపీ అంటూ పోస్ట్ లు పెడుతున్నారు.

## అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది



రీసెంట్ డేస్ లో కొం తమంది హీరోయిన్స్ ఓవర్ నైట్ లో స్టార్ డమ్ సొంతం చేసుకుం టున్నారు. ఒకే ఒక్క సినిమాతో పాపులర్ అవుతు న్నారు. ఇప్పటికే మన దగ్గర యంగ్ బ్యూటీస్ చాలా మంది. ఒకొక్క సినిమాకు ఒకొక్క హీరోయిన్ పరిచ యం అవుతుంది. అయితే ఓ ముద్దుగుమ్మ మాత్రం ఇండస్ట్రీలో నాయా రికార్డ్ క్రియేట్ చేసింది. కేవలం 22ఏళ్ల ఆ ముద్దుగుమ్మ ఇండస్ట్రీని షేక్ చేసింది.

ఆమె అందానికి, నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆమె తొలి సినిమానే వందలకోట్ల కలెక్షన్స్ రాబట్టింది. స్టార్ హీరోలు కూడా ఆమె నటనకు, అందానికి ఫ్లాట్ అయ్యారు. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇటీవలే బాక్సాఫీస్ వద్ద ఓ సినిమా సంచలనం సృష్టిస్తుంది. ఆ సినిమాతో 22 ఏళ్ల హీరోయిన్ రికార్డ్స్ తిరగరాస్తుంది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో మారుమోగుతున్న పేరు అనీత్ పద్ద. వయసు 22 సంవత్సరాలు. పంజాబ్ లోని అమృత్ సర్ లో జన్మించిన ఈ వయ్యారి.. మోహిత్ సూరి దర్శకత్వం వహించిన సయ్యారా సినిమాతో కథానాయికగా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. జూలై 18న విడుదలైన ఈ సినిమా రూ. 570 కోట్లకు పైగా వసూలు చేసింది. ఈ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది అనీత్ పద్ద. అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరు ఈ అమ్మడు గురించి తెలుసుకోవడానికి ట్రై చేశారు. అనీత్ పద్ద.. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేషన్ చేస్తుందట. నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది అనీత్ పద్ద. ఇప్పటికే పలు యాడ్స్ చేసింది. ఇక సయ్యారా సినిమాతో కథానాయికగా వెండితెరకు పరిచయమైంది. ఫస్ట్ మూవీతోనే ఊహించని విజయాన్ని ఖాతాలో వేసుకున్న ఈ సుందరి.. ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. సయ్యారా సినిమాపై చాలా మంది సెలబ్రెటీలు, స్టార్ హీరోలు కూడా ప్రశంసలు కురిపించారు. హీరోహీరోయిన్స్ పై పొగడ్తలు కురిపించారు.

# సెమీస్ రేసులో టీమిండియా..!

### పాండ్యా, అభిషేక్ మెరుపులు..

చావోరేవో పోరులో భారత జట్టు జూలు విదిల్చింది. టాపార్డర్ ఆకాశమే హద్దుగా చెలరేగి రికార్డు స్కోరందించగా.. జింబాబ్వేపై 72 పరుగులతో జయభేరి మోగించింది టీమిండియా. రికార్డు ఛేదనకు దిగిన ప్రత్యర్థిని వందలోపే ఆలౌట్ చేస్తుందనకుంటే.. కనీసం వంద పరుగుల తేడాతో అయినా గెలవలేదు. అయితే.. తొలిపోరులో దక్షిణాఫ్రికా చేతితో కంగుతిన్న టీమిండియా ఈ విజయంతో సెమీస్ ఆశలు సజీవంగా ఉంచుకుంది. గ్రూప్ ఏ నుంచి సఫారీ జట్టు సెమీస్‌కు అర్హత సాధించింది. లీగ్ దశను అజేయంగా ముగించి.. సూపర్ 8ను ఓటమితో ఆరంభించిన భారత్.. కీలకమ్యాచ్‌లో జింబాబ్వేను చిత్తు చేసింది. అహ్మదాబాద్‌లో దక్షిణాఫ్రికా చేతిలో 76 పరుగుల తేడాతో ఓడిన టీమిండియా.. చెపాక్‌లో ఆఫ్రికా జట్టుపై 72 పరుగుల తేడాతో గెలుపొందింది. అయితే.. వెస్టిండీస్‌పై 9 వికెట్లతో జయభేరి మోగించిన సఫారీ టీమ్.. గ్రూప్ ఏ నుంచి దర్జాగా సెమీస్‌లో అడుగుపెట్టింది. ఈ పరిస్థితుల్లో చివరి నాకౌట్ పోరు భారత్, కరీబియన్ జట్టుకు కీలకం కానుంది. గెలిచిన జట్టు ముందంజ వేస్తుంది. ఒకవేళ మ్యాచ్ రద్దైతే.. మెరుగైన రన్‌రేటున్న విండీస్ సెమీస్ బెర్తు పట్టేస్తుంది.





రికార్డు ఛేదనలో జింబాబ్వే ఇన్నింగ్స్‌ను ఓపెనర్లు బ్రియాన్ బెన్నెట్(97 నాటౌట్), మరుమని(20)లు దూకుడగా ఆరంభించారు. పవర్ ప్లేలో వీరిద్దరూ స్కోర్ 40 దాటించారు. అయితే.. అక్షర్ పటేల్ ఓవర్లో మరుమని షాట్ ఆడి ఇషాన్ చేతికి చిక్కాడు. కాసేపటికే డియన్ మైయర్స్(6)ను వరుణ్ చక్రవర్తి వెనక్కి పంపాడు.

అనంతరం కెప్టెన్ సికిందర్ రజా(31) జతగా బెన్నెట్ పెద్ద షాట్లు ఆడాడు. వీరిద్దరూ సిక్సర్లతో అలరిస్తూ అర్ధ శతకం భాగస్వామ్యం నెలకొల్పారు. రజాను అర్ష్‌దీప్ ఔట్ చేయగా.. మున్యోగా( 11), ముసెకివా(7)లు త్వరగానే పెవిలియన్ చేరారు. ఓవైపు వికెట్లు పడుతున్నా బెన్నెట్ మాత్రం తగ్గేదేలే అన్నట్టు చెలరేగి సెంచరీకి చేరువయ్యాడు. కానీ.. ఓవర్లో సిక్స్, ఫోర్ రావడంతో జింబాబ్వే 184కే పరిమితమైంది.

### చితక్కొట్టిన పాండ్యా, అభిషేక్

సెమీస్ ఆశలు నిలవాలటే గెలిచి తీరాల్సిన మ్యాచ్‌లో భారత క్రికెటర్లు శివాలెత్తిపోయారు. ఓపెనర్ అభిషేక్ శర్మ(55) ఫామ్ చాటుకుంటూ అర్ధశతకంతో రెచ్చిపోగా.. వచ్చినవాళ్లు వచ్చినట్టు వీరంగం సృష్టించారు. జింబాబ్వే బౌలర్లను హడలెత్తిస్తూ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(33), తిలక్ వర్మ(44 నాటౌట్)లు కసిదీరా కొట్టగా.. హార్దిక్ పాండ్యా(50 నాటౌట్) తన స్టయిల్ విధ్వంసంతో ఫినిషింగ్ టచ్ ఇచ్చాడు. టాపార్డర్ సహా మిడిల్ మెరుపులతో టీమిండియా పొట్టి ప్రపంచకప్‌లో 256తో వ్యక్తిగత రికార్డు(గతంలో 220 రన్స్)ను బ్రేక్ చేసింది.



# విండీస్‌ను చిత్తు చేసిన సౌతాఫ్రికా..

### 9 వికెట్ల తేడాతో వెస్టిండీస్ జట్టు చిత్తు

### సౌతాఫ్రికా జట్టు సెమీస్‌కు క్వాలిఫై

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో సౌతాఫ్రికా జైత్రయాత్ర కొనసాగుతోంది. వరుస విజయాలతో లీగ్ దశను అజేయంగా ముగించిన సఫారీ టీమ్.. సూపర్-8 దశలోనే అదే జోరు కొనసాగిస్తోంది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో పటిష్ట భారత్‌ను మట్టికరిపించిన మార్క్రమ్ సేన.. తాజాగా డేంజరస్ టీమ్ అయిన వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. గురువారం అహ్మదాబాద్ వేదికగా జరిగిన తమ రెండో సూపర్-8 మ్యాచ్‌లో సౌతాఫ్రికా 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించి విండీస్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో సౌతాఫ్రికా గ్రూప్-1 నుంచి సెమీస్ బెర్త్‌ను దాదాపు ఖరారు చేసుకోగా వెస్టిండీస్ సంక్లిష్టం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 176 పరుగులు చేసింది. జాసన్ హోల్డర్(31 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 49), రొమారియో షెఫర్డ్(37 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 52 నాటౌట్) అసాధారణ ప్రదర్శన కనబర్చారు. ఈ ఇద్దరూ 8వ వికెట్‌కు 89 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. సౌతాఫ్రికా బౌలర్లలో లుంగి ఎంగిడి(3/30) మూడు వికెట్లు తీయగా.. కగిసో రబడా, కార్బిన్ బోష్ రెండేసి వికెట్లు పడగొట్టారు. అనంతరం సౌతాఫ్రికా 16.1 ఓవర్లలో వికెట్ నష్టానికి 177 పరుగులు చేసి గెలుపొందింది. ఎయిడెన్ మార్క్రమ్(46 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 82 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. క్వింటన్ డికాక్(24 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 47), ర్యాన్ రికెల్టన్(28 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 45 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. వెస్టిండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ ఒక వికెట్ తీసాడు. సౌతాఫ్రికా విజయంతో టీమిండియా సెమీస్ అవకాశాలు మెరుగయ్యాయి. ఎలాంటి రన్‌రేట్ టెన్షన్ లేకుండా జింబాబ్వేతో పాటు వెస్టిండీస్‌తో తమ తదుపరి మ్యాచ్‌లను భారత్ గెలిస్తే సరిపోతుంది. ఇందులో ఒక్క మ్యాచ్ ఓడినా ఇంటిబాట పడుతుంది.



మరోవైపు ఈ ఘోర పరాజయంతో వెస్టిండీస్ రన్‌రేట్ కూడా భారీగా పడిపోయింది. ం5.350 నుంచి 1.791కు వెస్టిండీస్ రన్ రేట్ తగ్గింది. భారత్‌తో జరిగే తమ ఆఖరి మ్యాచ్‌లో విజయం సాధిస్తేనే విండీస్ సెమీస్ చేరనుంది. లేదంటే ఇంటిబాట పట్టనుంది.

# పర్సనల్ లైఫ్‌లోనూ కియారా సక్సెస్

సినిమా ఇండస్ట్రీలో కొంతమంది హీరోయిన్లు సక్సెస్ ట్రాక్ కంటిన్యూ చేస్తూ పర్సనల్ లైఫ్‌ను కూడా ఎంతో ఎంజాయ్ చేస్తుంటారు. అలా ప్రొఫెషనల్, పర్సనల్ కెరీర్‌లో ఏ లోటూ లేకుండా ఆడియన్స్‌ని ఎంటర్‌టైన్ చేస్తున్న హీరోయిన్ కియారా అద్వానీ). అందంతో పాటు యాక్టింగ్ టాలెంట్‌తో ప్రేక్షకులకు అట్రాక్ట్ చేసే ఈ నటి ప్రస్తుతం బాలీవుడ్ బిజీ భామల్లో ఒకరిగా మారిపోయింది. హిందీతో పాటు తెలుగులోనూ సినిమాలు చేస్తున్న కియారా.. ఒక పక్క సినిమాలు, యాడ్స్ చేస్తూనే మరోవైపు లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. రామ్‌చరణ్ హీరోగా నటించిన 'వినయ విధేయ రామ', గేమ్ ఛేంజర్ సినిమాలతో పాటు మహేశ్ బాబుతో 'భరత్ అనే నేను'లో నటించి తెలుగు ఆడియన్స్‌ని కియారా అద్వానీ దగ్గరైంది. అందంతో పాటు యాక్టింగ్ టాలెంట్ ఆమె సొంతం. 1992, జులై 31న ముంబైలో కియారా జన్మించింది. ఈ బ్యూటీ అసలు పేరు అలియా అద్వానీ. తండ్రి జగదీప్ అద్వానీ బిజినెస్‌మ్యాన్ కాగా, తల్లి జెనీవీవ్ జాఫ్రీ టీచర్. కియారా ముంబైలోని కేథడ్రల్, జాన్ కానన్ స్కూల్‌లో స్కూలింగ్, తర్వాత జై హింద్ కాలేజీలో మాస్ కమ్యూనికేషన్ డిగ్రీ కంప్లీట్ చేసింది.



అయితే ఆమె బంధువులు సినీ ఇండస్ట్రీలో ఉండటంతో చిన్నప్పటి నుంచే బాలీవుడ్ గ్లోరీ, గ్లామర్‌కి అట్రాక్ట్ అయ్యింది. కియారా 2014లో 'ఫగ్లీ' మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 2016లో వచ్చిన స్పోర్ట్స్ బయోపిక్ 'ఎం.ఎస్ ధోనీ : ది అన్‌టోల్డ్ స్టోరీ'లో ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేసి సక్సెస్ ట్రాక్‌లోకి వచ్చింది. లస్ట్ స్టోరీస్‌లో (2018) పోషించిన అన్ సాటిస్‌ఫైడ్ లైఫ్ పార్ట్‌నర్ క్యారెక్టర్‌తో తనలోని టాలెంట్‌ని బయటపెట్టింది. ఇక షాహిద్ కపూర్‌తో కలిసి సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన 'కబీర్ సింగ్'లో ప్రీతి క్యారెక్టర్ హైలెట్. గుడ్ న్యూజ్, షేర్షా, భూల్ భూలైయా 2, జగ్ జగ్ జీయో, సత్యప్రేమ్ కి కథ వంటి మరెన్నో చిత్రాలు చేసింది. డాన్ 3, టాక్సిక్ మూవీల్లోనూ నటిస్తోంది. కియారా కాంటెంపరరీ లైఫ్‌స్టైల్ తన క్యారెక్టర్‌ని రిఫ్లెక్ట్ చేస్తుంది. ఆమె బాలీవుడ్ హీరో సిద్దార్థ్ మల్హోత్రాను లవ్ మ్యారేజ్ చేసుకుంది. షేర్షా సినిమా షూటింగ్ టైమ్‌లో వీరి మధ్య ప్రేమ చిగురించింది. ఇప్పుడు వీరిద్దరికి కుమార్తె పుట్టింది. ప్రస్తుతం కియారా ఫ్యామిలీ బాంద్రాలో నివసిస్తోంది. ఈమె తన పర్సనల్ లైఫ్ అప్‌డేట్స్‌ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609